కడప-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
బుధవారం 17 డిసెంబర్ 2025

## సోమశిల ముంపు బాధితులకు ఎక్స్‌గ్రేషియా

**నందలూరు, డిసెంబర్ 16 ప్రభాతవార్త :**

అన్నమయ్య ఉమ్మడి జిల్లాలో సోమశిల ప్రాజెక్టు ముంపునకు గురైన 54 గ్రామాలకు చెందిన అర్హులైన కుటుంబాలకు ఆర్‌అండ్‌ఆర్ ప్రయోజనాల కింద ఎక్స్‌గ్రేషియా పంపిణీకి చర్యలు ప్రారంభించినట్లు నందలూరు మండల తాసిల్దార్ అమరేశ్వరి తెలిపారు. ఈ అంశానికి సంబంధించి హైకోర్టులో దాఖలైన డబ్ల్యూ.పి. నెంబర్ 119/2022లో వచ్చిన ఆదేశాల మేరకు ముంపు గ్రామాల అవార్డు దారులను గుర్తించి, రికార్డుల పరిశీలన కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. రెవెన్యూ అధికారులు, గ్రామ సర్వేయర్లు, గ్రామ రెవెన్యూ సహాయకులతో కూడిన బృందాలు క్షేత్రస్థాయిలో పరిశీలనలు చేపడుతు న్నాయని పేర్కొన్నారు. పోత్తపి, కొమ్మూరు, కోనాపురం, తిమ్మరాజుపల్లి, కిచ్చంపేట, తాళ్లవరం, చాపలవారిపల్లి, కొత్తపల్లి, రామాంభపురం, రంగాయపేట, వెంకట రాజంపేట, మజార కోనాపురం, ఎగువ రాచపల్లి తదితర ముంపు గ్రామాల్లో ఈ ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. అర్హులైన అవార్డుదారులు ఆధార్ కార్డు నకలు, అవార్డు కాపీ నకలు, బ్యాంకు పాస్‌బుక్ నకలు, రేషన్ కార్డు వంటి పత్రాలతో ఆయా గ్రామ సచివాలయాల్లో లేదా నందలూరు మండల కార్యాలయంలో సమర్పించాలని సూచించారు. 17, 18 తేదీలలో చాపలవారిపల్లి, కొత్తపల్లి, వెంకట రాజంపేట, మధిర తిమ్మరాజుపల్లి, రామాంజనేయపురం, జంగాలపల్లి, రంగాయపల్లి, మధిర కోనాపురం, ఎగువ రాచపల్లి తదితర గ్రామాల అవార్డుదారులు నందలూరు తాసిల్దార్ కార్యాలయంలో సంప్రదించ వలసిందిగా ఆమె కోరారు. ప్రతి ముంపు బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా పారదర్శకంగా ప్రక్రియ నిర్వహిస్తామని, కోర్టు ఆదేశాల అమలులో ఎలాంటి జాప్యం ఉండదని మండల తాసిల్దార్ అమరేశ్వరి స్పష్టం చేశారు.

## సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులు పెట్టి, షేర్ చేసిన 11 మంది అరెస్ట్

**కడప క్రైం, డిసెంబరు 16, ప్రభాతవార్త:**



సాధారణ ఎన్నికలకు ముందు ప్రస్తుత కడప ఎమ్మెల్యేని ఉద్దేశించి అనుచిత వ్యాఖ్యలు చేసిన మీడియాను ఉపయోగిస్తూ సదరు వీడియోను సోషల్ మీడియాలో అసభ్యంగా పోస్టులు పెట్టడంతో పాటు వాటిని ఇతరులకు షేర్ చేస్తూ ఎమ్మెల్యే పరువు ప్రతిష్టలకు భంగం కలిగించిన కేసులో 11 మందిని అరెస్టు చేసినట్లు కడప ఇన్‌ఛార్జి డీఎస్పీ జి.రాజేంద్ర ప్రసాత్ తెలిపారు. రెడ్డిప్పగారి శ్రీనివాసులరెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. శ్రీనివాసరెడ్డి, షేక్ నూర్‌బాషా, పాలెం ప్రతాప్‌రెడ్డి, షేక్ నిజాముద్దీన్, లక్కిరెడ్డి రామకృష్ణారెడ్డి, షేక్ మహ్మద్ రియాజ్, సయ్యద్ ఇమ్రాన్‌బాషా, వెంకటరమణ, సయ్యద్ ఇస్మాయిల్‌బాషా, షేక్ జబీవుల్లా, షేక్ ముదస్సర్‌లపై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. మీడియా సమావేశంలో వన్‌టౌన్ సీఐ చిన్నపెద్దయ్య, చిన్నచౌకు సీఐ ఓబులేసు, వన్‌టౌన్ ఎస్సైలు అమర్‌నాథ్‌రెడ్డి, ప్రదీప్‌కుమార్, చిన్నచౌకు ఎస్సైలు రాజ రాజేశ్వరరెడ్డి, రవికుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

### నాగుల చెరువు

# ప్రక్షాళన జరిగేనా....?



- చెరువులో నకిలీ రిజిష్టర్లు
- చుట్టూ ఆక్రమణలు
- ప్రభుత్వాలు మారినా పట్టించుకోని నాయకులు, అధికారులు
- అధికారుల నిర్లక్ష్యం వల్లే చెరువులో ఆక్రమణలు

**బద్వేలు, డిసెంబర్16 (ప్రభాతవార్త):**

పట్టణానిక వెన్నెముకలా ఉన్న నాగుల చెరువులో ఆక్రమణలు తొలగించి ప్రక్షాళన చేపట్టాలని గత 10 సంవత్సరాలకు పైగా ప్రజలు నాయకులకు, అధికారులకు విన్నవిస్తున్నా చీమ కుట్టినట్లుగా ఉండకపోగా రోజురోజుకు చెరువులో ఆక్రమణలు పెరిగిపోతున్నాయి. పట్టణ నడిబొడ్డున ఇంత విశాలమైన వాతావరణంలో నాగులచెరువు సుందరీకరణ జరిగితే పట్టణానికే హంగు తెస్తుందని భావించి ఎంతోమంది ఫిర్యాదు చేసినా పట్టించుకునే నాదుడే లేడు. చెరువులో ఉన్న కబ్జాలు తొలగించి చెరువు హద్దులు తేల్చాలని గత కొద్ది సంవత్సరాలు గా మాజీ నీటి సంఘం అధ్యక్షులు శివయ్య పోరాటం చేస్తుంటే అధికారులు, నాయకులు మద్దతు ఇవ్వాల్సిందిపోయి మాకెందుకులే అన్న నిర్లక్ష్యంగా ఉండడం వలన ఈరోజు కబ్జాలు పెరిగిపోయి, చెరువులో ఉన్న కబ్జాలకు సంబంధించిన ఒక రాయి కూడా తీయలేని దుస్తితి ఏర్పడుతుంది. ఆక్రమించినవారు కూడా మమ్మల్ని ఏమి చేయలేరనే ధీమాతో ఉంటే ఇదే అదునుగా భావించిన మరికొంతమంది నకిలీ రిజిష్టర్లు చేయించుకుని మా స్థలం అని నిర్మాణాల చేపట్టే దుస్థితి ఏర్పడింది. చెరువుచుట్టూ కొన్ని రిజిష్టర్లు, కొన్ని డికేటి స్థలాలు ఉన్నాయి. డికేటి ఉన్నవారు సర్దుకుంటూ వచ్చారు గాని, పక్క నే ఉన్న రిజిష్టర్ స్థలానికి సంబంధించి నెంబర్లు వేసి స్థలంలో రిజిష్టర్ చేయించుకుని హక్కుదారులు పొంది నిర్మాణాలు చేపట్టే దుస్థితి ఏర్పడుతున్నా అధికారులు మాత్రం చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. ముఖ్యంగా ఇరిగేషన్ శాఖ అధికారుల నిర్లక్ష్యం వల్లే ఈరోజు చెరువులో పూర్తి ఆక్రమణలు జరిగాయని ప్రజలు ఆరోపిస్తున్నారు.184 ఎకరాలు విస్తీర్ణంల ఉన్న ఈ చెరువు ఎంతోమంది రైతులకు, ప్రజలకు ఉపయోగపడేలా ఉన్న దానిపై అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదు. చెరువు చుట్టూ ఇళ్లలు, స్థలాల వారు మంచి వాతావరణం ఉందని నాగుల చెరువును చూసినపుడల్లా భావిస్తుంటే వాటిలో పెరిగిన కంపచెట్లు, దుర్వాసన వచ్చే వ్యర్థాల వల్ల చెరువు దయనీయంగా మారింది. చెరువు రూపు రేఖలు మార్చాలని గత 10 సంవత్సరాలుగా నాయకులకు విన్నవిస్తున్నా ఏ మాత్రం పట్టించుకోకపోవడంతో ప్రజలు మండిపడుతున్నారు. కూటమి ప్రభుత్వం అయినా నాగులచెరువు గురించి పట్టించుకుంటారని ప్రజలు ఎదురుచూస్తున్నా ఫలితం లేకుండా పోయింది. గతంలో డీసీ గోవిందరెడ్డికి ప్రజలందరూ ఫిర్యాదు చేస్తే 10 సంవత్సరాలు కాలయాపనచేసి ఏ మాత్రం రక్షణ చేపట్టలేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ చెరువు ప్రక్షాళన చేపడితే పట్టణం సుందరీకరణకు ఒక వెన్నెముకలా తయారయ్యే అవకాశం ఉంటుందని భావించి ఆక్రమణలు తొలగించాలని ఇప్పటికే శింగసాని శివయ్య అనే నాయకుడు పోరాటం చేస్తున్నాడు. ఈ మద్యకాలంలో కోర్టు కూడా అక్షింతలు వేయడంతో అధికారులు హుటాహుటీన పరుగులు పెట్టి నాగులచెరువులో ఉండే హద్దులను పరిశీలించి నోటీసులు జారీ చేశారు. కానీ తర్వాత దాని గురించి పట్టించుకున్న పాపన పోలేదు. పట్టణానికి ఈశాన్య ప్రాంతంలో వెన్నెముకలా ఉన్న ఈ చెరువు అభివృద్ధి చెందినా, ప్రక్షాళన జరిగినా హైదరాబాదు ట్యాంక్ బండ్‌ను తలపించేలా కనపడుతుంది. ఇన్నికోట్లు పెట్టి పనికిరాని అభివృద్ధి కార్యక్రమాలు చేస్తారే గాని నాగులచెరువు అభివృద్ధికి ఒక్కరూపాయి ఖర్చుచేసిన దాఖలాలు లేవు. మొదటగా కబ్జాలు తొలగిస్తే నాగులచెరువు రూపురేఖలే మారిపోయే పరిస్థితి ఏర్పడుతుంది.

**అధికారులు దృష్టిపెడితే రూపు రేఖలే మారిపోతాయి:**

నాగుల చెరువు ఆక్రమణలు తొలగించి ప్రక్షాళన చేపడితే వాటి రూపురేఖలే మారిపోతాయని మాజీ నీటి సంఘం అధ్యక్షులు సింగసాని శివయ్య అన్నారు. దీనికోసం గత కొన్ని సంవత్సరాలుగా కోర్టు వెంట తిరుగుతున్నామని రైతులకు మేలు జరిగే ఈ చెరువును కాపాడుకునేందుకు ఎంతో ప్రయత్నిస్తున్నామన్నారు. ఆహ్లాదకరంలో ఉండే ఈ చెరువు ప్రక్షాళన జరగాలంటే అదికారులు ప్రత్యేక దృష్టిపెడితే తప్ప లేకపోతే ఎవరూ ఏమి చేయలేరని కోర్టు కూడా అనేక మార్లు నాగుల చెరువుపై దృష్టిపెడుతూ వచ్చిందని, ఈ మధ్య కాలంలో కోర్టు కూడా ఉత్తర్వులు ఇచ్చిందని అధికారులు కూడా ప్రయత్నిస్తున్నట్లు తెలిసిందన్నారు.

**- శింగసాని శివయ్య, నీటి సంఘం నాయకులు**

### రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం

## చివరి గడప వరకు చేర్చడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**చిన్నమండెం డిశంబర్ 16 ప్రబాత వార్త:**

మంగళవారం రోజు ఉదయం మండలంలోని బోరెడ్డిగారిపల్లి గ్రామంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్టంలో అభివృద్ధి, సంక్షేమం చివరి గడప వరకు చేర్చడమే కూటమి లక్ష్యం అని మంత్రి తెలిపారు. అనంతరం ఆయన జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజలు అధికారుల నుంచి వినతిపత్రాలు స్వీకరించి సమస్యల పరిష్కారానికి తక్షణమే పలువురు అధికారులను ఆదేశించారు. పలు సమస్యలకు ప్రత్యక్షంగా పరిష్కారాన్ని అందించిన మంత్రి ప్రజల్లో విశేష విశ్వాసాన్ని నెలకొల్పారు. ప్రజలకు దగ్గరగా ఉంటూ పరిష్కారమే ప్రధానంగా ప్రతి సమస్యకు తక్షణ స్పందన, సమస్యలను పరిష్కరించడమే లక్ష్యం చేయడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రిగారికి పలువురు అధికారులు నాయకులు దుశలవాలతో పుష్పగుచాలతో ఘనంగా సన్మానించారు.



## టిడిపి జిల్లా అధ్యక్షుల నియామకం

**కడప జిల్లా అధ్యక్షునిగా భూపేష్‌రెడ్డి, అన్నమయ్య జిల్లా అధ్యక్షునిగా సుగవాసి ప్రసాద్‌బాబు**

**రాయచోటి / జమ్మలమడుగు డిసెంబర్ 16 ప్రభాతవార్త**



భూపేష్‌రెడ్డి,



సుగవాసి ప్రసాద్‌బాబు

తెలుగుదేశం పార్టీ అధిష్టానం సుగవాసి ప్రసాద్ బాబుకు అన్నమయ్య జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెంటు అధ్యక్ష పదవిని దాదాపుగా ఖరారు చేసినట్లు కార్యకర్తలకు తెలియడంతో రాయచోటి లోని ప్రసాద్ బాబు కార్యాలయం వద్ద సందడి నెలకొంది. కార్యకర్తలు భారీగా తరలివచ్చి ఆయనకు దుశ్యాలువ కప్పి, పూలమాలలు వేసి బాణసంచా మోతలతో అభినందనలు తెలియజేశారు. జేజేలు కొడుతూ డాన్సులు కూడా చేశారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం జిల్లా పార్లమెంటు అధ్యక్ష పదవిని అధిష్టానం నిర్ణయించినట్లు కార్యకర్తలు అనుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు. అలాగే కడప జిల్లా తెదేపా అధ్యక్షునిగా తను నియమించినందుకు సీఎం నారా చంద్రబాబునాయుడుకు కృతజ్ఞతాభివందనాలు తెలుపుతున్నట్లు భూపేష్ సుబ్బరామిరెడ్డి తెలిపారు. ఈ సం దర్భంగా ఆయన మంత్రి నారా లోకేష్‌కు అలాగే అలాగే తనపై ఉనమ్మకం ఉంచి ఈ బాధ్యత అప్పగించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

# రాజంపేటలో 19న ప్రజలు గర్జించాలి



ప్రజాగర్జన వాల్ పోస్టర్లు ఆవిష్కరిస్తున్న ఉద్యమకారులు



రాజంపేట జిల్లా కేంద్రం చేయాలని ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

### ఉద్యమ నినాదంతో విద్యార్థులు ర్యాలీ

**రాజంపేట, డిసెంబర్ 16 ప్రభాతవార్త**

మన భవిష్యత్తు మన చేతుల్లోనే... మన బిడ్డల బంగారు భవిష్యత్ మన ఉద్యమ స్థాయిని బట్టి ఉంటుంది. ఈనెల 19న జరిగే ప్రజా గర్జనలో ప్రజాగలం అమరావతికి వినబడాలి. విద్యార్థుల ఉద్యమ నినాదం వారి భవిష్యత్తుకు బాసటగా మారాలి రాజంపేట జిల్లా కేంద్ర సాధన సమితి నేతలు పిలుపునిచ్చారు. మంగళవారం ఫ్యూచర్ మైండ్స్, షిరిడి సాయి రెయిన్బో స్కూల్ విద్యార్థుల తో కలిసి ర్యాలీలో పాల్గొన్నారు. విద్యార్థులు వుయ్ వాంట్ జస్టిస్ నినాదంతో రాజంపేట మారుమోగింది. కోలాటంతో జిల్లా కేంద్రం నినాదం కళకళలాడింది. పాత బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జేఏసీకి షిరిడి రెయిన్బో స్కూల్ యాజమాన్యం, ఫ్యూచర్ మైండ్స్ స్కూల్ యాజమాన్యం సంఘీభావం ప్రకటించింది. జేఏసీ సభ్యులు ఎల్లటూరి శివరామరాజు, పూల భాస్కర్, టి లక్ష్మీనారాయణ, అబ్బూరి ప్రభాకర్ నాయుడు, డి ఎస్ రావు, నీలి ఈశ్వరయ్య, రాజశేఖర్ నాయక్, చల్లా సుధాకర్, మహదేవయ్య, నాగిరెడ్డిపల్లె మాజీ సర్పంచ్, కూటమి నాయకులు ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని నిరసన వ్యక్తం చేయడం జరిగింది. నిరాహార దీక్ష శిబిరం వద్ద జిల్లా కేంద్ర సాధన సమితి నేతలతో పాటు నిరాహారదీక్ష చేసిన కూచివారిపల్లె గ్రామపంచాయతీ పరిధిలోని ప్రతినిధులు నిధులు ఈనెల 19 జరిగే ప్రజా గర్జన వాల్ పోస్టర్లు ఆవిష్కరించారు. ఏడో రోజు నిరాహార దీక్షలో టిడిపి గ్రామీణ అధ్యక్షుడు మేడికొండ రవికుమార్, కూచివారిపల్లె గ్రామపంచాయతీ నేతలు డాక్టర్ నవీన్, బాపనయ్య నాయుడు ,టెక్సమో మల్లికార్జున్, రామ నరసింహులు, క్లస్టర్ ఇంచార్జ్ వెంకటేశ్వర్లు, రాఘవ,పోలి చెరువు నీటి సంఘం అధ్యక్షుడు అధ్యక్షుడు నాగినేని నాగేశ్వరరావు, దివాకర్ నాయుడు,మన్నూరు సింగిల్ విండో చైర్మన్ ముల్లగూర సుబ్రహ్మణ్యం, సిద్దయ్య కూర్చున్నారు.

### ప్రతిసారి రెండు చుక్కలు..

## పోలియోపై నిరంతరం విజయం

**పల్స్ పోలియో ఇమ్యునైజేషన్ పోస్టర్ ఆవిష్కరణ**

**రాయచోటి టౌన్ డిసెంబర్ 16 ప్రభాతవార్త**



రాయచోటి జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని జాయింట్ కలెక్టర్ ఛాంబర్‌లో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పల్స్ పోలియో ఇమ్యునైజేషన్ కార్యక్రమానికి సంబంధించిన ప్రతిసారి రెండు చుక్కలు – పోలియోపై నిరంతరం విజయం" అనే పోస్టర్‌ను అన్నమయ్య జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ ఆవిష్కరించారు. పల్స్ పోలియో ఇమ్యునైజేషన్ కార్యక్రమం భారత ప్రభుత్వం దేశవ్యాప్తంగా చేపట్టిన ముఖ్యమైన ప్రజారోగ్య కార్యక్రమమని, దీని ప్రధాన లక్ష్యం పోలియోమైలిటిస్‌ను పూర్తిగా నిర్మూలించడమేనని జాయింట్ కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమం కింద ఐదు సంవత్సరాల లోపు వయస్సు గల పిల్లలందరికీ నోటి పోలియో వ్యాక్సిన్‌ను ఉచితంగా అందజేస్తారని వివరించారు. పల్స్ పోలియో రోజులలో ప్రత్యేకంగా నిర్వహించే రోగనిరోధకత డ్రైవ్‌ల ద్వారా వ్యాక్సినేషన్ చేయడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు, స్వచ్ఛంద సేవకులు, సమాజ సంస్థలు సమన్వయంతో పనిచేస్తూ వలస కుటుంబాలు, చేరుకోవడానికి కష్టమైన ప్రాంతాల్లోని పిల్లలకు సైతం వ్యాక్సిన్ అందేలా గరిష్ట కవరేజీ సాధిస్తున్నారని పేర్కొన్నారు. 2014లో భారతదేశం పోలియో రహిత దేశంగా ప్రకటించబడిందని, ఆ స్థితిని కొనసాగించేందుకు పల్స్ పోలియో కార్యక్రమం నిరంతరం అమలు కావడం ఎంతో కీలకమని తెలిపారు. ఈ నెల 21 ఆదివారం అర్హులైన ప్రతి పిల్లవాడిని సమీపంలోని పల్స్ పోలియో బూత్‌కు తీసుకువచ్చి వ్యాక్సిన్ వేయించి, దేశాన్ని పోలియో రహితంగా ఉంచడంలో తల్లిదండ్రులు, సంరక్షకులు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్ఓ లక్ష్మీ నరసయ్య, ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ జి. ఉషశ్రీ, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## 5జి మొబైల్‌తో సమర్థవంతంగా అంగన్వాడీ సేవలు

**కడప, డిసెంబర్ 16 : ప్రభాతవార్త**



మహిళా శిశు సంక్షేమ శాఖలో సమర్థవంతంగా సేవలను నిర్వహించేందుకు.. రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన 5బి మొబైల్ ఫోన్లు ఎంతో ఉపయుక్తం అవుతాయని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి.. రాష్ట్ర ప్రభుత్వం మహిళా శిశు సంక్షేమ శాఖ అంగన్వాడీ లకు సరఫరా చేసిన “శాంసంగ్ 5బి“ మొబైల్ ఫోన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల కలెక్టర్ మాట్లాడుతూ.. విధులు నిర్వహిస్తున్న అంగన్వాడీలకు అందచేసిన రాష్ట్ర ప్రభుత్వం. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అంగన్వాడీలకు 5బి శ్యాంసంగ్ మొబైల్ లను ఈ నెల 11వ తేదీన రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి లాంఛనంగా ప్రారంభించడం జరిగిందన్నారు. జిల్లాలో ప్రాజెక్ట్ ల వారిగా అంగన్వాడీ వర్కర్లకు, బ్లాక్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ లకు, సూపర్వైజర్ లకు పంపిణీ చేయటం జరుగుతుందన్నారు. డిపార్ట్మెంట్ ఉపయోగిస్తున్న అప్లికేషన్స్, పోషణ ట్రాకర్, బాలసంజీవని లో సమాచారం అప్లోడ్ వంటి సేవలను నిర్వహించేందుకు ఈ మొబైల్ సేవలు ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. వైఎస్ఆర్ కడప జిల్లాకు సంబందించి 2494 మందికి 5బి మొబైల్స్ ను మంజూరు చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం అందజేస్తున్న ఈ మొబైల్ ఫోన్ల ద్వారా ఆ శాఖకు సంబందించిన సేవలను మరింత సమర్థవంతంగా, సులభతరంగా నిర్వర్తించాలని అంగన్వాడీ సిబ్బందికి జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ పీడి పి.రమాదేవి, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## పక్కా స్కెచ్... ఊటుకూరులో 20 లక్షలు బంగారు చోరీ

**తిరుమలకు వెళ్లిన కుటుంబం**

**రాజంపేట, డిసెంబర్16 ప్రభాతవార్త**

అటు వెళ్లారు. ఇటు వచ్చారు.ఆ కుటుంబం తిరుమలకు వెంకటేశ్వర స్వామి దర్శనం కోసం వెళ్ళింది. వారు వెళ్ళిన కొద్ది గంటల్లోనే దొంగలు ఇంట్లో పడ్డారు. ఇంట్లో ఉన్న బంగారం అంతా దోచుకున్నారు. చోరీ వ్యవహారంలో పక్కా స్కెచ్ ఉంటుందని అనుమానాలు వ్యక్త అవుతున్నాయి. ఎందుకంటే.. రాజంపేట మండలం ఊటుకూరు గ్రామంలో నివాసముంటుప్రభుత్వ ఉపాధ్యాయుడు లక్కాకుల శ్రీనివాస్ సోమవారం సాయంత్రం తిరుమలకు భార్యతో కలిసి బయలుదేరాడు. రాత్రి 12: 30 గంటల నలుగు దుండగులు ఇంట్లో చొరబడ్డారు. ప్రధాన వీధిగుండా రాకుండా మరొక వీధి నుంచి వారు రావడం అనుమానాలకు తావిస్తోంది. ఎందుకంటే ప్రధాన వీధిలో బ్యాంకుకు సంబంధించిన సీసీ కెమెరాలతో పాటు మూడు కెమెరాలు ఉన్నాయి. వారు వెళ్లిన మరొక రహదారిలో కూడా ఇంకో కెమెరా ఉండడంతో దోపిడీ దొంగలు సిసి పుటేజులు కనిపించారు. ఇంట్లో సుమారు 20 తులాల బంగారు నగలు దొంగలు దోచుకెళ్ళినట్లు బాధితుడు శ్రీనివాస్ మన్నూరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. అలాగే 15000 నగదు కూడా ఉన్నట్టు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు క్లూస్ టీం కూడా వచ్చింది. చోరీ జరిగిన ఇంటిని అణువణువు ప్రశీలించారు. సాధారణంగా పల్లెల్లో దొంగతనం తిరగడం చాలా అరుదు. పల్లెల్లో కూడా దొంగలు పడడంతో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మన్నూరు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## పోలేరమ్మ దేవస్థానం గుడి దగ్గర సర్వే చేసి

# హద్దులు నిర్ణయించండి

**పులివెందుల డిసెంబర్ 16 ప్రభాతవార్త**



పులివెందుల పోలేరమ్మ గుడి దగ్గర సర్వే చేసి హద్దులు నిర్ణయించాలని మంగళవారం హిందూ ఐక్యవేదిక అధ్యక్షుడు కొంగనపల్లి మురళి ప్రధాన కార్యదర్శి చదలవాడ శ్రీనివాసులు కన్వీనర్ కోప్పల శ్రీనివాస్‌రెడ్డి ఆర్డీవోని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలేరమ్మ గుడి ఎదురుగా పాతిన కాషాయ జెండా గురించి రెండు రోజుల క్రితం ఆర్డీవో హిందూ ఐక్యవేదిక నాయకులకు నోటీసులు ఇచ్చి వివరణ ఇమ్మన్నారని ఈరోజు ఆర్డీవోని కలిసి వివరణ ఇచ్చామన్నారు .పూర్వం సర్వే నెంబర్ 80 బి 1/2 లొ గల స్థలంలో ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి గ్రామ దేవర జరిపే వారమని అలాగే అమ్మవారి గుడి ప్రాంగణాన్ని శుభ్రం చేయడానికి ఆ స్థలంలో ఉన్న బావిలో నుంచి నీరు తెచ్చేవారమని ప్రస్తుతం ఈ స్థలం ఆక్రమణకు గురైందన్నా రు ఈ సమస్యకు పరిష్కారం లభించాలంటే మసీదు ఉన్నటువంటి ప్రాంతాన్ని మొత్తాన్ని సర్వే చేసి హద్దులను నిర్ణయించాలని ఆర్డీవోకి వినతిపత్రం ఇచ్చామన్నారు ఈ కార్యక్రమంలో హిందూ ఐక్యవేదిక నాయకులు పాల్గొన్నారు.

## పెళ్లి ఇష్టం లేక యువకుడు ఆత్మహత్య

**రాజుపాళెం, డిసెంబర్ 16, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని వెల్లాల గ్రామ సమీప పంట పొలాల్లో మంగళవారం గొట్లూరు గ్రామానికి చెందిన షేక్ పెద్ద మీరావల్లి(24) పెద్దలు నిశ్చయించిన పెళ్లి ఇష్టం లేక పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ విషయమై ఎస్.ఐ కత్తి వెంకట రమణ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. వివరాల్లోకి వెళితే.. మృతుడు పెద్ద మీరావల్లి మెకానిక్ పనిచేసేవాడు. ఇతనికి నొస్సం గ్రామంలో పెళ్లి నిశ్చయమైనది. ఈ పెళ్లి అతనికి ఇష్టం లేక పెళ్లి దగ్గర పడుతున్న కొద్ది పెద్దలను ఎదిరించలేక సోమవారం బ్యాంకు పని మీద వెళుతున్నాను అని చెప్పి ఇంటి నుండి బయటకు వెళ్లిన మృతుడు మంగళవారం వెల్లాల గ్రామం పంట పొలాల్లో ఆత్మహత్య చేసుకున్నట్లు గ్రామస్తులు గుర్తించి మృతుని బంధువులకు తెలపడంతో మృతుడు తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

## ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలి

**వేంపల్లె: డిసెంబర్ 16 (ప్రభాత వార్త)**



ద్విచక్ర వాహనదారులు ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని సీఐ నరసింహులు తెలిపారు. కడప జిల్లా ఎస్పీ, పులివెందుల డిఎస్పి ఆదేశాల మేరకు మంగళవారం స్థానిక పోలీస్ సిబ్బంది హెల్మెట్‌లు ధరించి పోలీస్ స్టేషన్ వద్ద నుంచి నాలుగు రోడ్ల కూడలి వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం నాలుగు రోడ్ల కూడలి వద్ద వాహనదారులకు హెల్మెట్ ధరించడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి వివరించారు. వాహన దారులు హెల్మెట్ ధరించి వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు నివారించవచ్చని అన్నారు. హెల్మెట్ ధరించి వాహనం నడపడం వల్ల జరగరాని ప్రమాదం జరిగినప్పుడు హెల్మెట్లు ప్రాణాలు కాపాడుతాయని తెలిపారు.

## క్రమశిక్షనే విద్యార్థుల అభివృద్ధికి ఆయుధం

పులివెందుల డిసెంబర్ 16 , ప్రభాతవార్త :



క్రమశిక్షణే విద్యార్థుల యొక్క ఆయుధమని, ప్రపంచంలో ఎవరూ కూడా వెలకట్టలేనిది విద్య మాత్రమేనని ప్రతి విద్యార్థి పట్టుదలతో విద్యను అభ్యసించి ఉన్నత స్థానాలను పొంది కళాశాలకు మరియు విద్యార్థుల తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలనీ శ్రీ చైతన్య డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ ఏ.నారాయణ రెడ్డి విద్యార్థులను కోరారు. పట్టణంలోని స్థానిక చైతన్య డిగ్రీ కళాశాలలో ప్రథమ సంవత్సరం విద్యార్థులకు స్వాగతం పలుకుతూ ప్రెసర్స్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కళాశాలలోని వనరులతో పాటు అధ్యాపకులు అనుభవాన్ని వినియో గించుకొని విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును తీర్చితీద్దుకోవాలన్నారు. ఈ సందర్భంగా కళాశాలలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలలో విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వై నారాయణరెడ్డి, కళాశాల డైరెక్టర్ నీరజ, అధ్యాపకులు కళాశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## సమరశీల పోరాటాలు యుటిఎఫ్ కే సాధ్యం

పులివెందుల,డిసెంబర్ 16 ,ప్రభాతవార్త :

సమరశీల పోరాటాలు యుటిఎఫ్‌కే సాధ్యం అని రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీరాజా అన్నారు. మంగళవారం పులివెందులలోని ప్రభుత్వ ఉన్నత మెయిన్ పాఠశాలలో జరిగిన పులివెందుల ప్రాంతీయ యుటిఎఫ్ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీరాజా జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మాదన విజయకుమార్ పాలెం మహేష్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పులివెందుల నియోజకవర్గంలోని వివిధ మండలాలకు కన్వీనర్లను ఎంపిక చేయడం జరిగింది. పులివెందుల మండల కన్వీనర్ గా చప్పిడి శ్రీనివాసరెడ్డి, తొండూరు మండల కన్వీనర్‌గా సూర రమేష్‌బాబు, సింహాద్రిపురం మండల కన్వీనర్ గా కాయపాటి రామాంజనే యులు, వేముల మండల కన్వీనర్ గా కన్నె రాజశేఖర్, చక్రాయపేట మండల కన్వీనర్ గా బోడసాని రవిశంకర్ తదితరులను ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు చెరుకూరి శ్రీనివాసులు, ఏజాస్ అహ్మద్ రాష్ట్ర కౌన్సిలర్ డి.కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అభయ ఆంజనేయ స్వామికి పూజలు

బద్వేల్ అర్బన్, డిసెంబర్ 16, ప్రభాతవార్త



శ్రీ మహాలక్ష్మి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి మరియు అభయ అంజనేయ స్వామి దేవాలయంలో మంగళవారం వీరేశచార్యులు ఆధ్వర్యంలో ఆంజనేయస్వామికి పంచామృత అభిషేకం, ఆకు పూజ, సింధూర అర్చన పలు రకాల విశేష పూజలు నిర్వహించడం జరిగింది. ప్రత్యేక అభిషేక దాతలు గా పబ్బతి సత్య నారాయణ సతీమణి శ్రీదేవి, బైసాని శివ శంకర్ రెడ్డి కుటుంబ సభ్యులు సురేఖ,మదుల పల్లి వెంకట సుబ్బయ్య సతీమణి గంగా శాలిని కుటుంబ సభ్యులకు విశేష పూజల నిర్వహించి తీర్థప్రసాదాలు అందించారు

## పట్టణంలో ఘనంగా విజయ్ దివస్

బద్వేలుఅర్బన్ ,డిసెంబర్16 (ప్రభాత వార్త):




పట్టణంలో విజయ్ దివస్ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాల వద్ద వున్న అమరవీరుల సైనిక స్థూపానికి పూలదండలతో అలంకరించి ఘన నివాళులు అర్పించారు.రాచపూడి నాగభూషణం కళాశాలలో విజయ్ దివస్ పురస్కరించుకుని దేశ రక్షణలో సేవ చేసిన మాజీ జవాన్లతో కలిసి కళాశాల సిట్ కేడర్ విద్యార్థులు, కళాశాల నుంచి నాలుగురోడ్ల కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆర్మీజవాన్ల అమరవీరుల స్థూపానికి పూలదండ వేసి నివాళులర్పించారు.ప్రభుత్వ బాలుర పాఠశాలలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో విద్యార్థులు పాల్గొని రక్తదానం చేశారు.1971లో బంగ్లాదేశ్ విముక్తి విజయంలో భారతదేశం పాకిస్తాన్ పై విజయం సాధించినం ప్రతి సంవత్సరం డిసెంబర్ 16న ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు రిటైర్డ్ ఆర్మీ జవాన్ జి. శ్రీనివాసులు తెలిపారు.దేశ సంరక్షణలో ప్రాణాలను ధార పోసిన సైనికుల త్యాగాలను స్మరించుకోవడం మన బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో రామక్రిష్ణయ్య, శ్రీనివాసులు, పెంచలయ్య, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.


## గోవాలోని సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంటు పరిశీలన

పులివెందుల డిసెంబర్ 16, ప్రభాతవార్త :

రాష్ట్ర మునిసిపల్ శాఖ మంత్రి నారాయణతో కలిసి గోవా రాష్ట్రంలో శాసన మండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి పర్యటించి సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంటును పరిశీలించారు. మంగళవారం రాష్ట్ర మునిసిపల్ శాఖ మంత్రి నారాయణ, నెల్లూరు మేయర్ రూప్ కుమార్ యాదవ్‌తో కలిసి గోవా ప్రభుత్వం నిర్వహిస్తున్న అధునాతన సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్‌ను భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి సందర్శించారు. ప్లాంట్‌లో వ్యర్థ పదార్థాలను వర్గాల వారీగా ఎలా వేరు చేస్తారు, తడి చెత్త నుండి బయోగ్యాస్ ఉత్పత్తి విధానం, విద్యుత్ ఉత్పత్తి చేసే ప్రక్రియ, అలాగే మిగిలిన వ్యర్థాలను పర్యావరణానికి హానికరం కాకుండా ఎలా నిర్వహిస్తున్నారనే అంశాలపై అక్కడి అధికారులను అడిగి సవివరంగా తెలుసుకున్నారు.

## 22న చలో కలెక్టరేట్‌ను విజయవంతం చేద్దాం

సిద్దవటం డిసెంబర్ 16 ప్రభాతవార్త




మండలం కడపలోనే కొనసాగించాలని తలపెట్టిన 22న చలో కలెక్టరేట్ ను విజయవంతం చేద్దామని జేఏసీ నాయకులు పిలుపు నిచ్చారు. మండలకేంద్రమైన సిద్దవటం తహసీల్దార్ కార్యాలయం ఎదుట మంగళవారం జేఏసీ ఆధ్వర్యంలో 7వ రోజు రిలే నిరాహార దీక్షలు చేశారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ సిద్దవటం తాలూకాను నియోజకవర్గాల పునర్విభజనలో మూడు ముక్కలు చేశారన్నారు. కడపకు అత్యంత దగ్గరగా కడప ప్రజలతో ఎంతో అవినాభావ సంబంధం ఉన్న ఉన్న సిద్దవటం మండలాన్ని అన్నమయ్య జిల్లాలో కలపడం సబబుగా లేదని ప్రభుత్వం తీసుకున్న ప్రజా వ్యతిరేక నిర్ణయమన్నారు. సిద్దవటం మండలానికి చెందిన రాజకీయ నాయకులు, వ్యాపారవేత్తలు, ప్రముఖులు కడపలో ఉన్నారన్నారు. సిద్దవటం మండలానికి చెందిన విద్యార్థులు చదువుకునేందుకు, నిరుద్యోగులు ఉపాధి కోసం ప్రతిరోజూ కడపకు వెళ్తుంటారని సిద్దవటం మండలం కడపకు కూతవేటు దూరంలోనే ఉందన్నారు. అలాంటి సిద్దవటం మండలాన్ని రాయచోటి కేంద్రంగా అన్నమయ్య జిల్లాలో విలీనం చేయడాన్ని అభ్యంతరం తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దవటం జేఏసీ నాయకులు రాజగోపాలయ్య, పాలెం నారాయణ, అయ్యవారు నాయుడు, పోలు సుబ్బయ్య, బాలుగారి వెంకట సుబ్బయ్య, కొట్టే రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయం పద్ధతులు ఆచరించాలి

కలసపాడు, డిసెంబర్ 16 ప్రభాతవార్త:



మండలంలో పుల్లారెడ్డిపల్లె, మామిళ్లపల్లె గ్రామంలో మంగళవారం పొలంపిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కలసపాడు వ్యవసాయ అధికారి విజయ్ కుమార్ మాట్లాడుతూ రబీ సీజన్ లో వేసుకొనే ప్రతి పంటని ఖచ్చితంగా ఈ పంటనమోదు చేసుకోవాలని, అదే విధంగా అధిక యూరియా వాడకం తగ్గించి ప్రకృతి వ్యవసాయం పద్ధతులు ఆచరించి ఆరోగ్యకరమైన పంటలు పండించుకోవాలని రైతులకి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు మురళీధర్ రెడ్డి మాట్లాడుతూ రైతు ను రాజు చేయడమే ఈ ప్రభుత్వం ముఖ్య ఉద్దేశమని తక్కువ పెట్టబడి తో ఎక్కువ దిగుబడి ఇచ్చే రకాలు సాగు చేసుకోవాలని రైతులుకు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు హర్ష సునీల్ పాల్గొన్నారు.

## అంత్యోదయ రేషన్ కార్డులు అందజేయాలి

ప్రొద్దుటూరు క్రైం, డిసెంబరు 16, ప్రభాతవార్త:



ఆల్‌ఆఫ్‌యా దివ్యాంగుల సేవా సొసైటీ రాష్ట్ర కన్వీనర్ అఫ్జల్, చలపతిరావు ఆధ్వర్యంలో తహసీల్దారును కలిసి దివ్యాంగులకు ఇంటి స్థలం, దివ్యాంగులందరికీ 35 కేజీల అంత్యోదయ రేషన్ కార్డులు మంజూరు చేయాలని వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఆల్ ఆఫ్‌యా దివ్యాంగుల సేవా సొసైటీ రాష్ట్ర కన్వీనర్ దొడియం అఫ్జల్ మాట్లాడుతూ దివ్యాంగుల పేదరికంలో మగ్గుతున్నారు. రోజు రోజుకు పెరుగుతున్న ఇంటి అద్దె చెల్లించలేని దుర్భరమైన జీవితాన్ని గడుపుతున్నారు. ప్రభుత్వం దివ్యాంగుల పరిస్థితిని పట్టించుకోలేదన్నారు. చలపతిరావు మాట్లాడుతూ మీ హయాంలో దివ్యాంగులకు 35 కేజీల అంత్యోదయ బియ్యం కార్డులు మంజూరు ఏసి ఆదుకోవాలన్నారు. కావునా దివ్యాంగుల పట్ల దయ ఉంచి పేద కుటుంబాలైన దివ్యాంగులకు 35 కేజీల అంత్యోదయ బియ్యం కార్డులు మంజూరఉ చేసి ఆదుకోవాలన్నారు. దివ్యాంగులు, వయోవృద్దులకు ఇంటింటికి రేషన్ బియ్యం పంపిణీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగులు కమల్‌బాషా, ఓబయ్య, ఇసాక్, ప్రసన్న లక్ష్మి పాల్గొన్నారు.

## వృద్ధులకు ఉచితంగా దుస్తులు, దుప్పట్ల పంపిణీ


బ్రహ్మంగారిమఠం డిసెంబర్ 16 ప్రభాతవార్త



బ్రహ్మంగారిమఠం మండలంలో ఉన్న వృద్దులు కోసం పోరుమామిళ్లలో ఉన్నటువంటి చిత్తా శౌరి రెడ్డి మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో, ఫౌండేషన్ ఫర్ చిల్డ్రన్ ఇన్ నీడ్ సంస్థ సహకారంతో సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్. గీత, తోమాస్ రెడ్డి చిత్తా దంపతులు క్రిస్మస్, నూతన సంవత్సరాలను పురస్కరించుకొని ఉచితంగా మంగళవారం దుస్తులు, చలి దుప్పట్లను పంపిణీ చేశారు. వాటిని సంస్థ ప్రతినిది ఎల్. ప్రసాద్ రెడ్డి, జి. శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో సోమిరెడ్డి పల్లె గ్రామపంచాయతీ సర్పంచ్ సుదర్శన్ రెడ్డి చేతుల మీదుగా చుట్టుపక్కల గ్రామాల సోమిరెడ్డి పల్లె, ప్రభు నగర్, కందిమల్లాయపల్లె,చౌద రివారిపల్లి, నరసన్న పల్లె,గోడ్లవీడు, తోట్లపల్లె గ్రామాల నుంచి వచ్చిన 200 మంది వృద్ధులకు ఉచితంగా దుస్తులు, చలి దుప్పట్లను అందజేశారు.

## న్యాయవాదులకు ఇంటి స్థలాలు కేటాయించాలి

పీలేరు డిసెంబర్ 16 ప్రభాతవార్త;



ఎమ్మెల్యేకు వినతిపత్రం సమర్పిస్తున్న న్యాయవాదులు

పీలేరు కోర్టులో పనిచేస్తున్న న్యాయవాదులకు ఇంటి స్థలాలు కేటాయించాలని బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు బీసీ పురుషోత్తంరెడ్డి, ఆర్. చంద్రశేఖర్ ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్‌రెడ్డిని మంగళవారం ఆయన నివాసంలో కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పీలేరు కోర్టులో పనిచేస్తున్న చాలామంది న్యాయవాదులకు సొంత ఇళ్ళు లేక వేలకు వేల రూపాయలు ఇంటి బాడుగలు చెల్లిస్తూ అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. అలాంటి వారికోసం ప్రభుత్వం ఇంటి స్థలాలు ఇచ్చి అడ్వకేట్స్ కాలనీ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేను విన్నవించుకొన్నారు. ఈ విషయంపై స్పందించిన ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి అర్హులను గుర్తించి వారి పేర్లు ఇచ్చినట్లయితే అందరికీ న్యాయం చేస్తామని అడ్వకేట్స్ కాలనీ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది సివి రెడ్డి, యువ న్యాయవాది టిఎల్ వెంకటేష్ పాల్గొన్నారు.

## జాతీయ మహాసభలను విజయవంతం చేద్దాం

పీలేరు డిసెంబర్ 16 ప్రభాతవార్త:



సిఐటియు జాతీయ మహాసభలు విజయవంతం చేద్దామని ఏపీ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు డి. వెంకట్రామయ్య తెలిపారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మంగళవారం పీలేరు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద పీలేరు యూనియన్ అధ్యక్షులు బివి రమణ ఆధ్వర్యంలో సిఐటియు జెండా ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు వెంకట్రామయ్య, పీలేరు గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు బివి రమణ కార్మికులతో కలిసి సిఐటియు జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు మాట్లాడుతూ లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా పోరాడి సాధించిన 8 గంటల పని హక్కు కోసం, ఎర్రజెండా, అండగా సోషలిజం లక్ష్యంగా సరళీకరణకు, పెట్టుబడిదారులకు వ్యతిరేకంగా సిఐటియు పోరాటాలు సాగిస్తోందన్నారు. అదే స్ఫూర్తితో విశాఖపట్నంలో డిసెంబర్ 31 నుండి జనవరి 4వ తేదీ వరకు జరగనున్న 18వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్మిక నాయకులు చిట్టెమ్మ, రాధా రాణి, రెడ్డి రాజేశ్వరి, శాంతకుమారి, గురు, భాస్కర, అశోక్, నజీర్, భాను, వెంకటరమణ, సంధ్యారాణి, సరోజ, తులసి, ఇతర కార్మికులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియా కార్యదర్శిగా శ్రీలతారెడ్డి

పీలేరు , డిసెంబర్ 16 ప్రభాతవార్త:

వైఎస్సార్సీపీ సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి పీలేరు నియోజకవర్గం కలికిరికి చెందిన శ్రీలతారెడ్డిని నియమిస్తూ పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి ఉత్తర్వులు అందాయి. గత ఎనిమిది సంవత్సరాలుగా పార్టీ అభివృద్ధి కృషి చేస్తున్న శ్రీలతారెడ్డికి సముచిత స్థానం కల్పిస్తూ సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శిగా నియమించారు. దీంతో తన నియామకానికి సహకరించిన మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఎంపీ పెద్దిరెడ్డి వెంకటమిథున్‌రెడ్డికి, మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## అవకతవకలపై కలెక్టర్కు ఫిర్యాదు

పీలేరు , డిసెంబర్ 16 ప్రభాతవార్త:

మండలంలో రైతు సేవా కేంద్రాల ద్వారా ఎస్సీ, ఎస్టీ రైతులకు ఉచితంగా ఇవ్వాల్సిన వేరుశెనగ విత్తనాల పంపిణీలో అవకతవకలపై జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేసినట్లు మాలమహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరణి కుమార్, బద్దె భాను ప్రకాష్ తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ను కలసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో ఎస్సీ. ఎస్టీ రైతులకు ఇవ్వాల్సిన వేరుశెనగ విత్తన కాయలు అధికారులు తమ చేతివాటం ప్రదర్శించి స్థానిక టీడీపీ నాయకులతో కుమ్మక్కై పెద్దమొత్తంలో అనర్హులకు పంపిణీ చేశారని తెలిపారు. అవినీతికి పాల్పడిన వ్యవసాయాధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

## మహిళకు10 వేలు ఆర్థిక సహాయం...

ములకలచెరువు, డిసెంబర్16, ప్రభాతవార్త:

ములకలచెరువు మండలం, గూడుపల్లి పంచాయతీ, కనుగొన్న వారి పల్లి కి చెందిన కొమ్మిరి అశ్విని అనారోగ్యంగా ఉండడంతో ఆమె కుటుంబ సభ్యులకు మంగళవారం తంబాలపల్లి ఎమ్మెల్యే ద్వారకానాథ్ రెడ్డి పదివేల ఆర్థిక సాయం చేశారు. అంతేకాకుండా ఆమె ఆరోగ్యం కుదుటపడేంతవరకు తన వంతు ఆర్థిక సహాయం అందిస్తానని కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు.

## సెల్ టవర్ కోసం కొండెక్కిన ముద్దలదొడ్డి వాసులు

తంబళ్లపల్లె. డిసెంబర్ 16 ప్రభాతవార్త :

నేడు టెక్నాలజీ మారుమూల ప్రాంతానికి సైతం విస్తరించి అభివృద్ధి వైపు పరుగులు పెడుతున్నా తంబళ్లపల్లె మండలం ముద్దలదొడ్డి ప్రజలకు కనీసం సెల్ టవర్ యోగం లేక వెనుకబడిపోయారు. సెల్ టవర్ లేక రేషన్, పింఛన్, సంక్షేమ పథకాల కోసం ఈ కేవైసీ చేయాలంటే 30 అడుగుల ఎత్తున ఉన్న గుట్ట ఎక్కాల్సిందే. ఈ పరిస్థితిపై విసిగిపోయిన ప్రజలు మంగళవారం గుట్టెక్కి సెల్ టవర్ కోసం తమ నిరసనగళం విప్పారు. ఈ సందర్భంగా టిడిపి నాయకుడు వెంకట్ రెడ్డి మాట్లాడుతూ దశాబ్దాలుగా సెల్ టవర్ సమస్యతో ఇబ్బందులు పడుతున్నామని ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్య పరిష్కరించాలని కోరారు.

## ఆలయ భూముల కౌలు ఆదాయం రూ.90వేలు

నిమ్మనపల్లె, డిసెంబర్ 16 ప్రభాతవార్త :

అన్నమయ్య జిల్లా నిమ్మనపల్లె మండలం తవళం గ్రామంలో వెలసియున్న శ్రీ నేలమల్లేశ్వరస్వామి దేవస్థాన భూముల(మామిడితోపు) కోసం బహిరంగ వేలం నిర్వహించారు. ఈ వేలం దేవాదాయశాఖ తనిఖీ అధికారి ఎస్.శశికుమార్, ఈఓ మంజుల పర్యవేక్షణలో జరిగింది. ఈ వేలం పాటల్లో ఏడాదికి రూ.90 వేలు ఆదాయం వచ్చి దేవాదాయశాఖ ఖజానాకు సమకూరినట్లు తెలిపారు. ఈ వేలం పాటల్లో తవలం గ్రామ సర్పంచ్ కె.రెడ్డప్ప, రైతులు పాల్గొన్నారు.

## మోడల్ ప్రైమరీ స్కూల్ అభివృద్ధికి సహకరించండి

నిమ్మనపల్లె, డిసెంబర్ 16 ప్రభాతవార్త :

నిమ్మనపల్లె మండలంలోని మోడల్ ప్రైమరీస్కూల్ అభివృద్ధికి సహకరించాల్సిందిగా మండల అభివృద్ధి అధికారికి వినతిపత్రం అందజేశారు. వారు వెంటనే స్పందించి హ్యాండ్‌పంప్ ఎత్తును పెంచడానికి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించాగా వెంటనే ఆపనిని పూర్తి చేయడం జరిగింది. మండల అభివృద్ధి అధికారికి, ఆర్‌డబ్ల్యుఎస్ సిబ్బందికి, మండల విద్యాశాఖాధికారులకు ధన్యవాదాలు తెలిపారు.

## పిపిపి విధానాన్ని రద్దు చేయాలి

మదనపల్లె, డిసెంబర్ 16 ప్రభాతవార్త :




సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర సమితి పిలుపు మేరకు రాష్ట్రంలో 17 మెడికల్ కళాశాలల వద్ద పిపిపి విధానం రద్దు చేసి ప్రభుత్వంమే కొనసాగించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 18న మెడికల్ కళాశాల వద్ద జరుగు ధర్నాను జయప్రదం చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న సిపిఐ జిల్లా పి.మహేష్, సహాయ కార్యదర్శి తోపు క్రిష్ణప్పలు తెలిపారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ మదనపల్లె మెడికల్ కళాశాల నిర్మాణ పనులు 60శాతం పూర్తి అయి 40శాతం పూర్తిచేసి కళాశాలను నిర్మించాల్సి ఉందన్నారు. మెడికల్ కళాశాలను, ప్రభుత్వ ఆసుపత్రిని ప్రభుత్వ ఆదీనంలోనే కొనసాగించాలని డిమాండ్‌చేశారు. ఈనెల 18న మదనపల్లె మెడికల్ కళాశాల వద్ద నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యమ్రకంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి మురళి, జిల్లా కార్యవర్గ సభ్యులు సాంబశివ, శివరామక్రిష్ణదేవరా, స్థానిక నాయకులు సాయికిరన్, సిపిఐ మండల కార్యదర్శి రెడ్డిశేఖర్, తిరుమల తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ తండ్రికి పరామర్శ

ములకలచెరువు, డిసెంబర్16, ప్రభాతవార్త:



ములకలచెరువు మండలం, సోంపల్లి (సర్పంచ్) సర్పంచుల సంఘం అధ్యక్షుడు బిల్లూరి విష్ణువర్ధన్ రెడ్డి తండ్రి బిల్లూరి వివేకానంద రెడ్డి గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో ఉన్నారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి మంగళవారం ఆయన స్వగృహానికి వెళ్లి ఆయన ఆరోగ్యం పట్ల అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం కోసం బెంగళూరులో చికిత్సలు చేయిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఆముదాల మధుసూదన్ రెడ్డి, వడ్డెర సంఘం నాయకుడు కోనంగ శ్రీనివాసులు, టంగుటూరి విశ్వనాథ్, ఇంద్ర ట్రావెల్స్ ఈశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ క్రైం నేరాలుపై అవగాహన


రామసముద్రం డిసెంబర్ 16ప్రభాతవార్త



మండలం లోని పెద్దకురప్పల్లె గ్రామ పంచాయతీ తిరుమలరెడ్డిపల్లె గ్రామంలో క్రైమ్, సైబర్ నేరాలపై ఎస్సై దిలీప్ కుమార్ మంగళవారం క్రైమ్, సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఎస్సై మాట్లాడుతూ క్రైమ్, సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాలు మేరకు మంగళవారం వారం గ్రామంలో పర్యటించి గ్రామస్థులతో నేరుగా ముచ్చటించి వివిధ నేరాలపై భద్రత ప్రమాణాలపై గురించి ప్రజలకు క్లుప్తంగా వివరించారు. ప్రతి ఇంటిలో సి సి కెమెరాలు పెట్టుకోవాలన్నారు.మీ గ్రామంలో ఎవ్వరైనా అపరిచితులు వ్యక్తులు సంచారం చేస్తే అటువంటి వారిపట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. మీకు ఎవ్వరిపైన సందేహం కలిగితే పోలీస్ స్టేషన్ కు ఫోన్ చేయాలన్నారు. ఈకార్యక్రమంలో ఎస్సై దిలీప్ కుమార్, సిబ్బంది శ్రీనివాసులు, మణికంత, భరత్ రెడ్డి,గ్రామస్థులు రవీంద్రనాథ్ రెడ్డి, శివశంకర్ రెడ్డి, సందూరి సర్దార్ బాషా, కుమార్ స్వామి, సాఫ్ట్ వేర్ హరీష్,అలీషా,జనార్ధన రెడ్డెప్ప,గుంతలపేట శంకర్,నారాయణ గౌడ్,అనిల్ ఆకుతోట నారాయణ, మల్లి, అమర, సుబ్రహ్మణ్యం, నారాయణ స్వామి,బాబు,సుభాన్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## నీలాపురంలో పొలం పిలుస్తుంది

దువ్వూరు, డిసెంబర్ 16, ప్రభాతవార్త:



మండల పరిధిలోని నీలాపురం గ్రామంలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని వ్యవసాయ అధికారి అమర్‌నాథ్‌రెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు పలు సూచనలు, సలహాలు అందజేశారు. పంట సాగు చేసే సమయంలోను, పెరిగే సమయంలోను రైతులు ఎక్కువగా నత్రజనిని వాడుతున్నారని అలా వాడరాదన్నారు. పొటాష్ వాడితే నాణ్యతతో పాటు మంచి దిగుబడులు వస్తాయన్నారు. ప్రస్తుతం నీలాపురంలో సాగుచేసిన వేరుశనగ, మినుము, మొక్కజొన్న వంటి పంటలను పరిశీలించి వాటికి వచ్చే తెగుళ్లు, నివారణ మార్గాలపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ రవిలో సాగుచేసిన పంటలను పంట నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న సోలార్ ఎనర్జీ పవర్ ప్రదర్శన

పెద్దమండెం డిసెంబర్ 16 ప్రభాతవార్త

మండలంలోని పాఠశాలల్లో మంగళవారం జరిగిన మేళాలో విద్యార్థుల ప్రదర్శనలో విద్యార్థులు ప్రదర్శించిన సోలార్ ఎనర్జీ పవర్ ఇరిగేషన్ ఆకట్టుకుందని ఎంఈఓ మనోహర్ అన్నారు పెద్దమండెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన విజ్ఞానమేళాలో 9వ తరగతి విద్యార్థులు అబ్దుల్ రహమాన్ భావజాన్లు సోలార్ ఎనర్జీ పవర్ ఆదర్శలను ప్రదర్శించి దానిద్వారా పవర్ ఎనర్జీ ఎలా ఉత్పత్తి అవుతుందో ఉపాధ్యాయులకు విన్నవించారు దీనితో ఉపాధ్యాయులు బాలవిజ్ఞానంలో గొప్ప ప్రదర్శనను నిర్వహించారని హెచ్‌ఎం భాగ్యమ్మ సైన్స్ ఉపాధ్యాయులు కవిత కిరణ్ కుమార్ శ్రీనివాసులు అభినందించారు. వర్కింగ్ మోడల్ తో తయారుచేసిన సోలార్ ఎనర్జీ పవర్ విద్యార్థుల మేధాశక్తి వారి ఆలోచనకు నిదర్శనమనే బాల మేధావులుగా అభివర్ణించారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## ఇంటింటి సర్వేను సక్రమంగా చేయాలి

దువ్వూరు, డిసెంబర్ 16, ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రజల జీవన స్థితి గతులపై సర్వే చేయాలని ఆదేశించిందని అందువల్ల సచివాలయ సిబ్బంది ఇంటింటి సర్వేను సక్రమంగా చేయాలని ఎంపీడీవో సుబ్బారెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో వెల్ఫేర్ అసిస్టెంట్లకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుధవారం నుంచి నిర్వహించే సర్వేలో ప్రతి ఇంటి వద్దకు వెళ్లి ఆ ఇంటి స్థితిగతులు, ఎవరైనా ఉద్యోగస్తులు ఉన్నారా, పొలం ఎంత ఉంది ఆదాయ వనరులు ఎలా ఉన్నాయి అనే విషయాలపై సర్వేలు చేయాలన్నారు. సర్వేను సక్రమంగా నిర్వహించాలన్నారు. సచివాలయ సిబ్బంది అందరూ ఈ సర్వేలో పాల్గొనాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ డిప్యూటీ ఎంపీడీవో రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ స్థలంలోని చర్చిని తొలగించాలని వినతి

బద్వేల్ అర్బన్ డిసెంబర్ 16 ప్రభాతవార్త :



పట్టణం ఎన్జీవో కాలనీ ఏరియాలో లాయర్ బ్రహ్మ రెడ్డి ఇంటి దగ్గరలో దాదాపు 50 సంవత్సరాల క్రితం రెవెన్యూ వారు ప్రజల అవసరార్థం పిల్లల పార్కు గాని ప్రభుత్వ ఆఫీసుల కొరకు గానీ ప్రజల ఉపయోగము కొరకు కెటాయించిన దాదాపు 25 సెంట్లు స్థలాన్ని కొందరు ఆక్రమణదారులు అందులో చర్చి ఏర్పాటు చేశారని ఆ చర్చికి ప్రభుత్వ అనుమతి గాని అక్కడ ఉన్న స్థానిక కుటుంబాల అనుమతి లేకుండా చర్చి ఏర్పాటు చేయడం చట్టరీత్యా నేరమనని పలువురు ఆర్‌ఎస్ఎస్ నాయకులు అన్నారు. ఈ సందర్భంగా రామకోటి రాజు, పెరుగు వెంకటయ్య, పెద్ది సుధాకర్ తో పాటు పలువురు మాట్లాడుతూ గతంలో మున్సిపల్ అధికారులు అక్కడ ఉన్న అక్రమ కట్టడాలను కొంతవరకు తొలగించారని స్థానికులు చెబుతున్నారు కానీ మరలా చర్చి ఏర్పాటు చేసి కాంపౌండ్ నిర్మించడం అధికార ధిక్కారమే కదా ఈ విషయాలను వివరిస్తూ బద్వేల్ మున్సిపల్ కమిషనర్, ఆర్డీవోలకు వినతి పత్రం ఇవ్వడం జరిగిందన్నారు. కార్యక్రమంలో హిందూ ధర్మ రక్షావేదిక కన్వీనర్ రామకోటి రాజు, విశ్వహిందూ పరిషత్ బద్వేల్ మండల అధ్యక్షులు పెరుగు వెంకటయ్య, ఉపాధ్యక్షులు పెద్ది సుధాకర్, జిల్లా కార్యదర్శి కొండపల్లి సుభాష్, సురేష్, రవీంద్ర బాబు బిజెపి నాయకులు కుప్పాల నరసింహులు ,అశోక్ కుమార్ రెడ్డి శ్రీనివాసులు ,వెంకట సుబ్బారెడ్డి, రవి చంద్రారెడ్డి, తిరుపతయ్య పాల్గొని అధికారులకు విన్నవించారు.

## ప్రకృతిని పెంచేందుకు మొక్కలను విరివిగా నాటాలి

వేంపల్లె: డిసెంబర్ 16 (ప్రభాతవార్త)



ప్రకృతిని పెంచేందుకు ప్రతీ ఒక్కరూ విరివిగా మొక్కలు నాటి, పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని టిడిపి ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్, రైతు విభాగం జిల్లా అధ్యక్షుడు బాలస్వామిరెడ్డి లు అన్నారు. మంగళవారం స్థానిక ఉర్దూ జూనియర్ కళాశాల ఆవరణంలో కళాశాల ప్రిన్సిపాల్ రవి ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణంలో విద్యార్థులతో కలిసి టిడిపి ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్, రైతు విభాగం జిల్లా అధ్యక్షుడు బాలస్వామిరెడ్డి, మండల మైనార్టీ కన్వీనర్ తెలంగాణ వలి, టిడిపి యువనేత ఎస్పి శివకృష్ణారెడ్డి, కళాశాల ఛైర్మెన్ అబ్దుల్ గఫార్ బాష లు మొక్కలు నాటి నీరు పోశారు. మనిషి మనుగడ ప్రకృతిపై ఆధారపడి ఉంటుందని కాబట్టి ప్రకృతి బాగుండాలంటే చెట్లు ఎక్కువగా ఉండాలన్నారు. పర్యావరణ పరిరక్షణకు ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా తగ్గించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ రవి, టిఎన్ఎస్ఎఫ్ మండల శాఖ అధ్యక్షుడు యాసిన్, టిడిపి నేతలు అబ్దుల్, ఇస్మాయిల్, హరినాథ్ రెడ్డి, భాస్కర్, శివయ్య, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీపై అంత ద్వేషం ఎందుకు

వేంపల్లి: డిసెంబర్ 16 (ప్రభాతవార్త

ఉపాధి హామీ పథకం పేరు నుండి మోడీ ప్రభుత్వం మహాత్మా గాంధీ పేరును తొలగించడం చాలా అన్యాయం, దుర్మార్గం అని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి అన్నారు. మంగళవారం వేంపల్లి లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఇంతవరకు ఈ పథకం పేరు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అని ఉండేది .2009 నుండి ఈ పేరుతోనే ఈ పథకం అమలవుతోంది .మన్మోహన్ సింగ్ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు 2009లో ఈ పథకానికి ఈ పేరు పెట్టడం జరిగింది. అలాంటి పథకం పేరు నుండి మోడీ ప్రభుత్వం మహాత్మా గాంధీ అన్న పేరును తొలగించడం సోచనీయమన్నారు. ఇప్పటికైనా మోడీ ప్రభుత్వం పునరాలోచించి మహాత్మా గాంధీ పేరును అలాగే కొనసాగించాలని, గతంలో మాదిరిగానే కేంద్ర ప్రభుత్వం 90 శాతం నిధులు భరించాలని తులసి రెడ్డి మోడీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## ఆలయ అభివృద్ధికి తోడ్పాటునందించండి..

వేంపల్లి: డిసెంబర్ 16 (ప్రభాత వార్త)

వేంపల్లి వృషభాచలేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి తిరుమల తిరుపతి దేవస్థానం నిధులు కేటాయించి తోడ్పాటునందించాలని దేవస్థానం చైర్మన్ వెంకటరమణ అన్నారు. ఈ మేరకు బీజేపీ నాయకుల తో కలిసి మంగళవారం నాడు తిరుమలలో తిరుమల తిరుపతి పాలకమండలి సభ్యులు భాను ప్రకాష్ రెడ్డిని కలిసి వినతిపత్రం ఇచ్చారు. అనంతరం వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం వైఫల్యం కారణంగా అసంపూర్తిగా నిలిచిపోయిన వృషభాషలేశ్వర స్వామి దేవస్థానం లో తూర్పు, పడమర రాజగోపురాలు ప్రకారం నకు నిధులు కేటాయించాలని కోరగా ఆయన జెఈఓ వీరబ్రహ్మం ను కలిసి ఆలయ అభివృద్ధికి నిధులు కేటాయించేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలోబీజేపీ జిల్లా అధికార ప్రతినిధి హరి ప్రసాద్ బీజేపీ సీనియర్ నాయకురాలు విజయలక్ష్మి, వృషభాచలేశ్వర స్వామి దేవస్థానం ప్రధాన అర్చకులు హరిప్రవీణ్, సభ్యులు ఎన్. సునీల్, ఏనుగొండ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యమే మహాభాగ్యం

గోపవరం. డిసెంబర్. 16. ప్రభాతవార్త.



మండలం సూరేపల్లి గ్రామంలో నిర్వహించి ఆరోగ్యమే మహా భాగ్యం అని ఆరోగ్యం పట్ల నిరక్ష్యం చేయకూడదని బద్వేలు శ్రీ రాచపుడి నాగభూషణం కళాశాల పరిపాలన అధికారి రాచపుడి వెంకట సాయి కృష్ణ అన్నారు. నేడు గోపవరం మండలం సూరేపల్లి గ్రామంలో శ్రీ రాచపుడి నాగభూషణం కళాశాల ఎన్ ఎస్ ఎస్ యూనిట్ ఒకటి నిర్వహించిన మూడవరోజు ఎన్ ఎస్ ఎస్ క్యాంపులో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మెడికల్ క్యాంప్ నిర్వహించారు. ఈ మెడికల్ క్యాంప్ లో ఆయన పాల్గొని క్యాంప్ ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఉచితంగా మందుల పంపిణీ చేశారు. పరిశుభ్రతను పాటించాలని పిహెచ్‌సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మహేశ్వర్ రెడ్డి ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ ఎస్ ఎస్ కోఆర్డినేటర్ షాహినా, ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ అనూష, నర్సింగ్ స్టాఫ్ నాగమణి, గోపవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది, ఎన్ ఎస్ ఎస్ వాలంటర్లు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణలయంలో ధనుర్మాస పూజలు

ప్రొద్దుటూరు అర్బన్, డిసెంబర్ 16 ప్రభాతవార్త



శ్రీకృష్ణ ఆలయము నందు శ్రీకృష్ణ యాదవ సేవా సంఘం ఆధ్వర్యంలో ధనుర్మాస ప్రారంభంగా మంగళవారం గోదాదేవి పూజలు ప్రారంభించారు. శ్రీకృష్ణాలయయాదవ సేవా సంఘం అధ్యక్షుడు దాసరి బాల సుబ్బరాయుడు యాదవ్ దంపతులు, శ్రీకృష్ణ సమేత గోదాదేవికి పూజా కార్యక్రమమును ప్రారంభించారు. ఈ పూజా కార్యక్రమంలో మహిళలు విశేషంగా పాల్గొని గోదాదేవి 30 పాశురాలను ఆలపించి, వెంకటేశ్వరుని భజనలు నామాలు కీర్తించారు. ఈ పూజా కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షుడు నాలి కృష్ణారెడ్డి యాదవ్ దంపతులు, రిటైర్డ్ పోలీస్ ఆఫీసర్ బసయ్య దంపతులు, కోశాధికారి రాచగొల్ల వెంకటరమణ యాదవ్, కొమ్ముద్ది రాముడు యాదవ్ రిటైర్డ్ టీచర్, గాలం సుబ్బరాయుడు, సంగటి రవీంద్ర యాదవ్ పాల్గొన్నారు. పూజ అనంతరం తీర్థప్రసాదములను భక్తులకు అందించారు.

WANTED
Wanted Highly skilled-qualification-Diplomo in electronics / bachelor of electronics engineering -open category M/S g v ramana kadapa cell no 9490183662

## స్వాతి నక్షత్ర వేడుకలలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి

**తొండూరు డిసెంబర్ 16 ప్రభాతవార్త :**

గ్రామంలోని పాటిమీద వెలసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో స్వాతి నక్షత్రాన్ని పురస్కరించుకొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు స్వామివారికి తులసీ దళాలలు మరియు పూలతో అద్భుతంగా అలంకరణ చేయడం జరిగింది స్వాతి నక్షత్రాన్ని పురస్కరించుకొని దేవాలయంలో భజన బృందం వారిచే స్వామివారిని పల్లకి సేవలో గుడి చుట్టూ ప్రదక్షణ చేయించారు తదనంతరం మహా మంగళహారతిని దీపారాలతో ఆ ప్రాంతం అంతయు ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది ఉదయం నుంచి భక్తులు పెద్ద ఎత్తున వచ్చి స్వామివారిని దర్శించుకుని కయాకర్పూరం సమర్పించారు. అనంతరం భక్తులకు అన్నదాన తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## ఎస్టియు 79వ జిల్లా వార్షిక కౌన్సిల్ సమావేశం

**పెనగలూరు డిసెంబర్ 16 ప్రభాతవార్త**



మండలం అన్నమయ్య జిల్లా రాయచోటిలో ఉన్నటువంటి బిఐటిస్ కళాశాలలో జరిగిన ఎస్టియు 79వ జిల్లా వార్షిక కౌన్సిల్ సమావేశమందు జరిగిన ఎన్నికలలో పెనగలూరు మండలం నుంచి కోటపాటి యానాదయ్య, జి. శ్రీనివాసులును స్టేట్ కౌన్సిలర్లుగా ఎన్నుకోవడం జరిగినది. ఈ సందర్భంగా పెనగలూరు ఎస్టియు అధ్యక్షులు కె.మల్లికార్జున, ప్రధాన కార్యదర్శి ఏ. రాము, ఆర్థిక కార్యదర్శి బి. శివప్రసాద్ జిల్లా కౌన్సిలర్లు వి.శివారెడ్డి,సి. జయరామయ్య, బి.స్వామినాథన్, రాఘవరెడ్డి, జిల్లా మాజీఅధ్యక్షులు పిల్లి రామకృష్ణ శుభాకాంక్షలు తెలిపారు.

## ఆ నలుగురి పాత్రలో మేఐహెల్ప్యు

**ప్రొద్దుటూరు అర్బన్ డిసెంబర్ 16 ప్రభాతవార్త**



అన్నవరం నందు డి.హుస్సేనమ్మ అనారోగ్యంతో మరణించగా అంతిమ సంస్కరణలు చేయడానికి బంధువులు ఎవరు ముందుకు రాకపోవడంతో స్థానికులు ఫోన్ ద్వారా మేఐహెల్ప్యు ఫౌండేషన్ టౌన్ ప్రెసిడెంట్ సుబాహన్ ను సంప్రదించగా వారు స్పందించి మంగళవారం హిందు స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారం అంతిమ సంస్కరణలు నిర్వహించారు. ఇటువంటి గొప్ప కార్యక్రమానికి చేయూత అందించిన ఫౌండేషన్ చైర్మన్ మోరే లక్ష్మణ్ రావు,టౌన్ ప్రెసిడెంట్ సుబహాన్,వైస్ ప్రెసిడెంట్ మునీంద్రా,కృప అగ్ని షారోన్ ట్రస్ట్ సభ్యులు ప్రసన్న కుమార్,సురేష్ పాల్ ,సాయి తదితరులకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

## కన్నుల పండుగగా సెమీ క్రిస్మస్ వేడుకలు

**బద్వేల్ అర్బన్ డిసెంబర్ 16 ప్రభాతవార్త :**



బద్వేలు పట్టణంలోని సుందరయ్య కాలనీలో బ్లెస్సింగ్ చర్చి నందు సెమి క్రిస్మస్ కార్యక్రమం మంగళవారం జరిగినది. ఈ కార్యక్రమంలో రెవరెండ్ డాక్టర్ బిషప్ గుర్రం శేఖర్ మార్కాపురం జేఎల్ఎం మినిస్ట్రీ వ్యవస్థాపకులు శేఖర్ వాక్య సందేశాన్ని అందించారు. యేసుక్రీస్తు మానవ రక్షణ కొరకు పరలోకము నుండి భూలోకానికి మానవ అవతారము ధరించి ఈ లోకములో జన్మించి నశించి పోతున్న మానవజాతికి. వెలుగులను నింపాలని. చీకటిని విడిచిపెట్టి. క్రీస్తు ప్రేమను సమాజంలో అందరికీ అందించాలని ప్రేమ దయ కరుణ అనేకులకు సహాయము చేయగలిగిన వారిగా ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంఘము బ్లెస్సింగ్ చర్చ్ దైవ సేవకులు అనేకులు పాల్గొన్నారు. క్రిస్మస్ కేకు క్యాండిల్ లైట్ ఆరాధన దేవునికి మహిమార్థంగా జరిగినది అనేకులు పాల్గొన్నారు దైవ ఆశీర్వాదాలు పొందారు. ఈ కార్యక్రమమును నిర్వహించిన రెవరెండ్ వీర దాసరి భాస్కర్ సునీత భాస్కర్, వీరదాసరి క్రిస్టఫర్ సంఘస్తులు పాల్గొన్నారు.

## పల్స్ పోలియోను విజయవంతం చేద్దాం

**ముద్దనూరు,డిసెంబర్ 16 ప్రభాతవార్త:**



పట్టణ పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం 21, 22,23వ తేదీలలో చేపడుతున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని సిబ్బంది విజయవంతంగా పూర్తి చేయాలని సమావేశం నిర్వహించినట్లు డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ కరిష్మా తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అప్పుడే పుట్టిన బిడ్డను మొదలుకొని ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు తప్పకుండా పల్స్ పోలియో చుక్కలు వెయ్యాలని, సమాజంలో పోలియో బాధిత పిల్లలు ఉండకూడదని తప్పకుండా వైద్య సిబ్బంది క్షుణ్ణంగా పరిశీలించి పోలియో చుక్కల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాధాకృష్ణ వేణి, మండల విద్యాశాఖ అధికారి నాగేశ్వర్ నాయక్, ఆరోగ్య విస్తరణ అధికారి శ్రీనివాసరెడ్డి,హెల్త్ అధికారి ప్రసాద్ యాదవ్, ఐసిడిఎస్ అధికారులు విశాలాక్షి, లక్ష్మీదేవి ల్యాబ్ టెక్నీషియన్ జాసన్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఫ్యాక్షన్ గ్రామంలో కార్డన్ అండ్ సెర్చ్

**ముద్దనూరు, డిసెంబర్ 16 ప్రభాతవార్త:**



మండల పరిధిలోని ఫ్యాక్షన్ గ్రామమైన చింతకుంట గ్రామాన్ని జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు మంగళవారం సిఐ దస్తగిరి ఆధ్వర్యంలో కార్డన్ అండ్ సెర్చ్ నిర్వహించి అనుమానిత ప్రదేశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. గ్రామంలో పర్యటించి అర్హత పత్రాలు లేని ఆరు ద్విచక్ర వాహనాలను స్వాధీన పరుచుకుని, ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా హెచ్చరించారు. సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించి, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతుంటే 112 నంబర్ కు ఉచితంగా కాల్ చేసి సమాచారం అందివ్వాలన్నారు. పోలీసులు పాల్గొన్నారు.

## చట్ట పరిధిలోనే చర్యలు చేపట్టండి

**ప్రొద్దుటూరు డిసెంబర్ 16 ప్రభాతవార్త**



ప్రొద్దుటూరు మండలం చౌడూరు గ్రామంలోని పోతు పోరంబోకు భూములను 40 ఏళ్లుగా సాగు చేస్తున్న రైతులపై చట్టపరిధిలోనే అధికారులు చర్యలు తీసుకోవాలని మాజీ ఎమ్మెల్యే వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. మంగళవారం చౌడూరు గ్రామ రైతుల తో కలిసి ఆయన స్థానిక తాసిల్దార్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపీఐఐసీ శాఖ ఎమ్మెస్ ఎంఈ ఏర్పాటు కోసం చౌడూరు గ్రామంలోని 60 ఎకరాల పోతు పోరంబోకు భూములను రెవెన్యూ శాఖ స్వాధీనం చేసుకున్న ప్రయత్నం చేస్తుందన్నారు కానీ 4ఏళ్లుగా ఆ గ్రామంలోని రెక్కాడితే డొక్కాడని 20 మంది రైతులు 30 ఎకరాలు అంటే ఒక్కొక్కరు ఎకరా ఎకరం ముక్కలు ఎకరా సాగు చేస్తూ పంటలు పండించుకొని జీవనం కొనసాగించుకుంటున్నారన్నారు. రెవెన్యూ శాఖ మరియు పోలీసులు ఆ బక్క చిక్కిన రైతుల భూములు స్వాధీనం చేసుకునేందుకు దౌర్జన్యం చేయడం సరి కాదన్నారు. నిజంగా ఏపీఐఐసీ ద్వారా చిన్న తరహా పరిశ్రమలు ఏర్పాటు చేయాలన్న సంకల్పం ఉంటే ఓటమి ప్రభుత్వం అంచనాలు తయారు చేసి నిధులు విడుదల చేసిన తర్వాత రైతులతో చర్చించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసిన అనంతరం చట్ట పరిధిలోనే భూములు స్వాధీనం చేసుకోవాల్సి ఉంటుందన్నారు. లేదంటే బాధితుల పక్షాన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ మార్తల ఓబులరెడ్డి చౌడూరు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## మహిళకు రక్తదానం

**ప్రొద్దుటూరు డిసెంబర్ 16 ప్రభాతవార్త**

ప్రొద్దుటూరు పట్టణం బుడ్డాయి పల్లెకు చెందిన పందిటి సువర్ణ రక్తహీనత తో బాధపడుతూ ఒక ప్రైవేటు ఆసుపత్రిలో అక్కడి వైద్యుల సలహా మేరకు రక్తము అవసరమని బాధితురాలు బంధువులు స్థానిక ఆదరణ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు బైసాని సత్యనారాయణ సంప్రదించగా ఆ సంస్థలోని సభ్యులు మాకం లక్ష్మీ నరసింహులు బాధిత మహిళలకు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఆదరణ స్వచ్ఛంద సేవా సంస్థకు రక్తదానం చేసిన మాకం నరసింహులు కి బాధిత బంధువులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## జిల్లా సమగ్ర అభివృద్ధి సీపీఐ ఎంఎల్ ధ్యేయం

**బద్వేలు, డిసెంబర్16, (ప్రభాతవార్త):**



జిల్లా సమగ్రాభివృద్ధి సీపీఐఎంఎల్ పాటుపడుతోందని, ఆపార్టీ జిల్లా స్టాండింగ్ కమిటి మెంబర్ చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం భగత్ సింగ్‌నగర్‌లోని పార్టీ కార్లాయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లా అభివృద్ధికి కూటమి ప్రభుత్వం తక్షణమే నిధులు కేటాయించి జిల్లాలోని పెండింగ్ పరిశ్రమలకు నిధులు కేటాయించకపోతే తిరుగుబాటు తప్పదన్నారు. ఈ నెల 6,7 తేదిలలో జిల్లా పరిషత్లులో జిలాసమగ్ర అభివృద్ధిపై చర్చ జరిగిందని జిల్లా ఉక్కుపరిశ్రమ, సోమశిల నుంచి బద్వేలుకు నీటి పారుదలకై గత టీడీపీ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీలను అమలుచేయాలన్నారు. అలాగే భాకరా పేట నుంచి గిద్దలూరు రైల్వే మార్గం బద్వేలు పెద్ద చెరువు కలసపాడు దగ్గర ఉన్న రాచ్చెరువును మిని రిజర్వాయర్గా తీర్చిదిద్దాలన్నారు. పులివెందులలోని మెడికల్ కళాశాలను ప్రైవేటు పరం చేయక ప్రభుత్వమేదానిని నడపాలని తదితర డిమాండ్లు చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు సీపీఐఎంఎల్ నాయకులు పాల్గొన్నారు.

## ముందస్తు క్రిస్మస్ వేడుకలు సన్మానం

**రైల్వేకోడూరు డిసెంబర్ 16 ప్రభాతవార్త**



పట్టణంలోని హెచ్ఎంఎం హై స్కూల్‌లో మంగళవారం కరస్పాండెంట్ దేవ సుందరం ఆధ్వర్యంలో ముందస్తు క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దీక్ష మైఖేల్ బాబు గూడూరు క్రైస్తవ నాయకులు బత్తిన విజయ్‌కుమార్ ఎస్ఏఎల్‌సి ఎడ్యుకేషనల్ చైర్మన్ జ్ఞాన ప్రకాష్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవ సుందరం పాల్గొన్న చిన్నారులతోను వారి తల్లిదండ్రులతోనూ మాట్లాడుతూ కడప జిల్లాలో అతి పురాతన పాఠశాలల్లో హెచ్ఎంఎం హైస్కూల్ ఒకటని ఈ పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో రాష్ట్రస్థాయిలోనూ వివిధ రకాల హోదాలలో పని చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది హెడ్మాస్టర్ ప్రసాద్ కళ్యాణ్ వర్మ చందు కృష్ణ నవీన్ శ్రీదేవి చిన్నుతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## తాసిల్దార్ కార్యాలయ నిర్మాణానికి కృషి చేస్తాం

**తంబళ్లపల్లె డిసెంబర్ 16 ప్రభాతవార్త :**



తంబళ్లపల్లె తాసిల్దార్ కార్యాలయం ఏడాదిగా శిథిలావస్థకు చేరుకుంది. ఈ విషయమై వార్త దినపత్రికలో తాసిల్దార్ కార్యాలయానికి గ్రహణం వీడేనా కథనంపై మంగళవారం స్థానిక టిడిపి నేతలు పీకేఎం యుడిఎ చైర్మన్ సురేష్ బాబు దృష్టికి తీసుకెళ్లారు. ఆయన పురాతన కార్యాలయాన్ని స్వయంగా సందర్శించి కార్యాలయం దుస్థితిపై స్పందించి నూతన కార్యాలయం నిర్మాణానికి అధిష్టానం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అదే విధంగా స్థానిక నేతలు శివపురం రోడ్డు, పార్టీ కార్యాలయం నిర్మాణానికి స్థలం, పెండింగ్ లోని సచివాలయాల నిర్మాణాలు, ఇంకా పలు సమస్యలు ఆయన దృష్టికి తీసుకెళ్లగా ఆయన సానుకూలంగా స్పందించి పరిష్కార హామీ ఇచ్చారు. ఆయన హామీతో టిడిపి నేతలు హర్షం వ్యక్తం చేశారు.

## ఆత్మీయ సమ్మేళనం జయప్రదం చేయండి

**బద్వేలు , డిసెంబర్ 16, ప్రభాతవార్త**



ఈనెల 21వ తేదీన కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు పట్టణంలో రాష్ట్ర సగర ఉపాధ్యాయులు మరియు ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేస్తున్నట్లు ఆ సంఘ రాష్ట్ర కోశాధికారి కూరాకు రవింద్ర తెలియజేశారు. బద్వేల్ పట్టణంలోని ఎన్జీవో హోమ్ లో ఈ సమావేశానికి సంబంధించి మంగళవారం సంఘ నాయకులందరూ ఆవిష్కరించారు. బద్వేల్ నియోజకవర్గం లో కూడా ఉప్పర / సగర జనాభా అధిక సంఖ్యలో ఉన్నారని.అయితే సరైనటువంటి అవకాశాలు లేక రాజకీయంగా, విద్యాపరంగా ఎదగలేకున్నారని నాయకులు కూరాకు సుబ్బరాయుడు పేర్కొన్నారు. సగరులు విద్యాపరంగా మరియు రాజకీయంగా చైతన్యం పొందాలని తద్వారా సమాజానికి ఉపయోగపడగలరని ఉపాధ్యాయుడు మజ్జారి నరసింహులు పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయులు కూరాకు రవి, రామచంద్ర వెంకటేశ్వర్లు నరసింహులు మరియు ఏ ఈ ఈ సునీల్, ఉద్యోగులు శ్రీహరి, చెన్న కృష్ణ, వెంకటరమణ పాల్గొన్నారు.

## గాంధీ పార్క్ అభివృద్ధికి ఎంపీజే వినతి

**ప్రొద్దుటూరు అర్బన్ డిసెంబరు 16 ప్రభాతవార్త**



పట్టణంలోని గాంధీ పార్క్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మూవ్‌మెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ (ఎంపీజే) ప్రతినిధులు మంగళవారం అసిస్టెంట్ కమిషనర్ కొండయ్యకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీజే రాయలసీమ ఇంచార్జ్ ఎండి. అయూబ్ ఖాన్ మాట్లాడుతూ, గాంధీ పార్క్‌కు చుట్టూ కంచె లేకపోవడం వల్ల కుక్కలు లోపలికి వస్తున్నాయని, ఆకతాయి పిల్లలు అరుగులు, ఆట వస్తువులు ధ్వంసం చేస్తున్నారని తెలిపారు. అలాగే సిబ్బందిపై దాడుల ఘటనలు కూడా చోటు చేసుకున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. పార్క్‌కు కంచె ఏర్పాటు చేయడంతో పాటు, సమగ్ర అభివృద్ధి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. పార్క్‌లో ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీజే రాయలసీమ ఇంచార్జ్ ఎండి అయూబ్ ఖాన్‌తో పాటు పట్టణ అధ్యక్షులు హుస్సేన్ బాషా, పట్టణ కార్యదర్శి రఫిక్, కోశాధికారి ఇస్మాయిల్, సభ్యులు ఎస్పీ ముక్తియార్, అబ్దుల్ గని, అల్లా ప్రకాష్, ఫరాన్ పాల్గొన్నారు.

## ఉపాధిహామీ పటిష్టంగా అమలు చేయాలి

**మదనపల్లె, డిసెంబర్ 16 ప్రభాతవార్త :**



ఉపాధిహామీ పథకాన్ని పటిష్టంగా అమలు చేయాలంటూ సిపిఎం జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఉపాధిహామీ బిల్లు స్థానంలో ప్రతిపాదిస్తున్న కేంద్రం వికసత్ భారత్–రోజ్‌గర్ అజీవికామిషన్(గ్రామీణ ఏబిజిఆర్ఏ ఎంజి) చట్టమైతే ఉపాదిహామీ చట్టం తలలేని మొండెంగా తయారు అవుతుందన్నారు. ఉపాధిహామీ చట్టంలో హామీ అనే పదాన్ని తొలగించడం ద్వారా చట్టం నిర్వర్యం అవుతుందన్నారు. కొత్త చట్టం ద్వారా మెరుగైన ఉపాది అవకాశాలు కల్పిస్తారని, పనిదినాలు 125దినాలకు పెంచుతున్నట్లు చెప్పి 60రోజులు పని నిషేదం విదించారని తెలిపారు. ఉపాదిహామీల కూలీల పొట్టకొట్టేందుకే కేంద్ర ప్రభుత్వం కుట్రలు పన్నుతోందన్నారు. రైతుల పంటకు గిట్టుబాటు ధర, పంట పెట్టుబడి కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలం చెందిందన్నారు. ఈ బిల్లుకు వ్యతిరేకంగా ఉపాధిహామీ కార్మికులు, వ్యవసాయ కూలీలు ఆందోళన చేపట్టాలని పిలుపునిచ్చారు.

## ఘనంగా బాస్ ఆవిర్బావ దినోత్సవం

### అలరించిన అంబేద్కర్ నాటకం

**మదనపల్లె, డిసెంబర్ 16 ప్రభాతవార్త :**



నాటక ప్రదర్శన చేస్తున్న దృశ్యం

భారతీయ అంబేద్కర్ సేన (బాస్) 14వ ఆవిర్బావ దినోత్సవ వేడుకల్లో భాగంగా అంబేద్కర్ నాటకం అలరింపచేసింది. పట్టణంలోని సిఎస్ఐ కమ్యూనిటి హాలులో అంబేద్కర్ జీవిత చరిత్రపై రూపొందించిన సంగం శరణం గచ్ఛామి నృత్య గేయ నాటికను ప్రదర్శించారు. ఈ ఆవిర్బావ దినోత్సవేడుకలకు ఎమ్మెల్యే షాజహాన్‌బాషా, బాస్ వ్యవస్థాపకులు పిటిఎం శివప్రసాద్, టౌన్‌బ్యాంకు ఛైర్మెన్ నాదేళ్ళ విద్యాసాగర్‌లు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారతీయ అంబేద్కర్ సేన 13ఏళ్ళ ప్రస్తాన ఎంతో స్పూర్తిదాయికంగా సాగిందిన్నారు. భవిష్యత్తులో ఈ సంస్థ సేవలు మరింత విస్తృతం చెందాలని ఆకాక్షించారు. అంబేద్కర్ నాటిక చాలా గొప్పగా ఉందని అందరూ చూడదగిన నాటికని తెలిపారు. అనంతరం శివప్రసాద్ మాట్లాడుతూ బాస్ కార్యకలాపాలకు ఎంతోమంది ప్రత్యేక్షంగా, పరోక్షంగా సహకరించారని వారి అందరికి కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో చేపట్టే కార్యక్రమాలకు సహకారం అందించాలన్నారు. ఈ నాటిక పలు బాషల్లో దేశవ్యాప్తంగా ప్రదర్శనలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మోడెం ప్రభాకర్, షంషీర్, కెవి.రమణ, గంగిరెడ్డి, పోతబోలు రెడ్డప్ప, మున్సిపల్ వైస్‌ఛైర్మెన్ జింకా చలపతి ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

## వెలుగుస్కూల్‌లో పిల్లలకు స్వెటర్లు వితరణ

**మదనపల్లె, డిసెంబర్ 16 ప్రభాతవార్త :**



సన్మానిస్తున్న దృశ్యం

పట్టణ సమీపంలోని అమ్మచెరువుమిట్ట వద్ద ఉన్న వెలుగు ప్రత్యేక పాఠశాలలో మంగళవారం చిన్నారులకు స్వెటర్లు వితరణ చేశారు. పట్టణంలోని మార్వారి ఇందిర, దిలీఫ్‌కుమార్‌లు వెలుగు వృద్దాశ్రంలో వృద్దులకు, చిన్నారుకలు స్వెటర్లు పంపిణీ చేశారు. వీరితో పాటు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు రెడ్డిసాహెబ్ పిల్లలకు స్వెటర్లు పంపిణీ చేశారు. ఈ సందర్బంగా వెలుగుస్కూల్ సెక్రటరీ ఉదయ్‌మోహన్‌రెడ్డి వారిని సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ భాగ్యలక్ష్మి, వార్డెన్ స్వేటి, సోషల్‌వర్కర్ గీతాలు పాల్గొన్నారు.

## జనగణనలో బిసిల కులగణన చేపట్టాలి

### బహుజన సేన రాష్ట్ర అధ్యక్షులు శ్రీచందు

**మదనపల్లె, డిసెంబర్ 16 ప్రభాతవార్త :**



ధర్నా నిర్వహిస్తున్న దృశ్యం

జనగణనలో భాగంగా బిసిల కులగణన చేపట్టాలని బహుజన సేన రాష్ట్ర అధ్యక్షులు శ్రీచందు డిమాండ్ చేశారు. మంగళవారం ఢిల్లీలో జాతీయ బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ బిసిల కోసం గతంలో అనేకమంది పోరాటాలు చేశారని, వారి పోరాటాలను కొనసాగిస్తామన్నారు. రాష్ట్రంలో 1986 లో ఆగిన బిసి రిజర్వేషన్ హక్కులు నేటికి పరిష్కారం కాలేదన్నారు. ప్రైవేటు రంగంలో బిసిలకు రిజర్వేషన్లు కల్పించాలని, మహిళా రిజర్వేషన్లలో బిసి మహిళలకు 33శాతం కల్పించాలన్నారు. హైకోర్టు, సుప్రీంకోర్టు జడ్జిల నియామకాల్లో రిజర్వేషన్లు కల్పించాలని, చట్టసభల్లో 50శాతం రిజర్వేషన్లు ఇవ్వాలన్నారు. నామినేటెడ్ పదవుల్లో జనాభా లెక్కల ప్రకారం బిసిలకు స్థానం కల్పించాలన్నారు. జాతీయ స్థాయిలో బిసిలకు రక్షణ కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నరసింహులు, మనోహర్‌రెడ్డి, చంద్రమౌళి, పద్మలత తదితరులు పాల్గొన్నారు.

## చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

**రామసముద్రం డిసెంబర్ 16 ప్రభాతవార్త**



మండలం దిన్నిపల్లి సమీపంలోని కెజివిపి పాఠశాలలో, విద్యార్థులకు చట్టాలపై మంగళవారం అవగాహన కల్పించారు. మహిళల రక్షణ, ఈవిటిజింగ్, పోక్సో, షీ టీమ్స్, యాంటి హ్యుమెన్, బాల్య వివాహాలు, సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఎస్సై దిలీప్ కుమార్ మాట్లాడుతూ సోషల్ మీడియా లో అపరిచితుల వ్యక్తులు పట్ల జాగ్రత్తగా ఉండాలని తప్పుడు సమాచారం, మోసాలు నుంచి ఎలా రక్షించు కోవాలో విద్యార్థులకు క్లుప్తంగా వివరించారు. మీకు ఏ కష్టం వచ్చిన 100,108ఫోన్ చేయండి అందుబాటులో ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై దిలీప్ కుమార్ స్కూల్ ప్రిన్సిపాల్ మస్తాన్ బీ, కానిస్టేబుల్ మణికంఠ ఉపాధ్యాయులు, స్కూల్ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## రబీ పొలం పిలుస్తుంది


**మైదుకూరు, డిసెంబర్ 16, ప్రభాతవార్త:**



మండలంలోని నంద్యాలంపేట, తువ్వపల్లి మరియు కట్టకిందపల్లె గ్రామాలలో రబీ పొలం పిలుస్తోందిలో మండల వ్యవసాయ అధికారి ఇ.బాల గంగాధర్ రెడ్డి రైతులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయా గ్రామాలలో సాగు చేసిన మొక్కజొన్న,సోద్ద మరియు టమోట పంటల సాగు మరియు తీసుకోవలసిన జాగ్రత్తలు అలాగే రబీ సీజన్ కి సంబంధించిన పంటల బీమా మరియు పంట నమోదు, ప్రభుత్వం ద్వారా వచ్చే అన్నదాత సుఖీభవ మరియు పీఎం కిసాన్ పథకాల గురించి చెప్పడం జరిగింది. అనంతరం ఏవో ఆధ్వర్యంలో పంట పొలాలను సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఇ.బాల గంగాధర్ రెడ్డి,సెరికల్చర్ అధికారి గుర్రప్ప,వ్యవసాయ శాఖ సిబ్బంది, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## వరిగడ్డి ట్రాక్టర్ ఢీకొని బాలుడు మృతి

**తంబళ్లపల్లె డిసెంబరు 16 ప్రభాతవార్త :**



వరిగడ్డి తో వస్తున్న ట్రాక్టర్ ఢీకొని ఓ బాలుడు మృతి చెందిన విషాదకర సంఘటన తంబళ్లపల్లె మండలంలో చోటుచేసుకుంది. పెద్దమండెం మండలం ముసిలికుంటకు చెందిన దేవేంద్ర కుమారుడు ఎం రాము (15) సొంత పనుల నిమిత్తం తన స్వస్థలం నుండి తంబళ్లపల్లె కు ద్విచక్ర వాహనంలో వస్తుండగా పరసతోపు పంచాయతీ చెవిటివారిపల్లె వద్ద వరిగడ్డి తో తంబళ్లపల్లెకు వస్తున్న ట్రాక్టర్ ఢీకొనగా ద్విచక్ర వాహనం అదుపుతప్పి బోల్తా పడి రాముకు గాయాలయ్యాయి. రామును చికిత్స నిమిత్తం తంబళ్లపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందాడు. స్థానిక పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## అగస్తీశ్వరాలయంలో గీతా పారాయణం

**ప్రొద్దుటూరు అర్బన్ డిసెంబర్ 16 ప్రభాతవార్త :**



పట్టణ నడిబొడ్డున వున్న అగస్త్యేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం నుండి గీతా పారాయణం ప్రారంభమైంది. ఈనెల 29వ తేది వరకు ప్రతిరోజు సాయంకాలం జరిగే శ్రీ మద్భాగవత్ గీత ప్రవచనంలో భాగంగా మొదటిరోజు ప్రవచన కార్యక్రమంలో శ్రీ రత్నమ్మ ప్రవచనాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ వంగల నారాయణ రెడ్డి, అన్నమయ్య కళా పీఠం రమణయ్య, నాగశయనం, పురోహితులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కరించిన వైద్యాధికారి

**కడప కార్పొరేషన్, డిసెంబర్ 16 ప్రభాతవార్త:**



కడప నగరపాలక సంస్థ పరిధిలోని 36 వ డివిజన్ అగాడిలో సోమవారం ప్రజా సమస్య పరిష్కార వేదికకు వచ్చిన ఫిర్యాదును మంగళవారం ప్రజా వైద్యాధికారి సౌదాగిరి రమేష్ నగరంలోని 36 వ డివిజన్ ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యను అక్కడికక్కడే పరిష్కరించాననీ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోమవారం ప్రజా సమస్య పరిష్కార వేదికకు ఫిర్యాదు వచ్చిందని ఆ ఫిర్యాదు దారుల వద్దకు వెళ్లి వారి సమస్యను పరిష్కరించడం జరిగిందన్నారు. డ్రైనేజీ వ్యవస్థ ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉండే విధంగా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించానన్నారు. ప్రతిరోజు ఆ ప్రాంతాలలో స్వీపింగ్ తప్పనిసరి చేయాలని, గార్బింగ్ పాయింట్లలో ఎప్పటికప్పుడు చెత్త తీసేసి అక్కడ బ్లీచింగ్ పౌడర్ చల్లాలని ఆదేశించానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శానిటరీ ఇన్స్పెక్టర్ లు శానిటరీ సెక్రటరీలు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కర్రసాము పోటీలలో మెరిసిన విద్యార్థులు

**పెండ్లిమర్రి, డిసెంబరు 16, ప్రభాతవార్త:**



ఎస్‌జీఎఫ్‌ఐ ఆధ్వర్యంలో జరిగిన 69వ రాష్ట్ర స్థాయి కర్రసాము పోటీల లో పెండ్లిమర్రి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు అండర్-19 విభాగంలో జాతీయ స్థాయికి సుమలత, గంగిరెడ్డి వివిధ విభాగాలలో ఎంపిక కావడం విశేషం. రూపశ్రీ, శశికళ, శ్రీజ రాష్ట్ర స్థాయిలోపాల్గొని సిల్వర్ మెడల్, బ్రాంజ్ మెడల్ సాధించడం విశేషం. సుమలత, గంగిరెడ్డి జనవరి 21 నుంచి ఢిల్లీలో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను జయచంద్ర మాస్టర్, ప్రిన్సిపల్, అధ్యాపకులు, తల్లిదండ్రులు అభినందించారు.

## ఎమ్మెల్యేచే సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ

**కలికిరి, డిసెంబరు 16, ప్రభాతవార్త:**



పీలేరు నియోజకవర్గం లోని పలువురు అనారోగ్యం, వివిధ ప్రమాదాల కారణంగా గాయపడి ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న 34 మందికి సుమారు రూ.3.54లక్షలు సీమం సహాయ నిధి చెక్కులు మంగళవారం పీలేరు నియోజకవర్గం ఎమ్మెల్యే నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి తన స్వగృహంలో బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజలకు ఆర్థిక సాయం అందించి వారిని ఆదుకోవడమే సీఎం నారా చంద్రబాబునాయుడు ముఖ్య ఉద్దేశమన్నారు. సీఎం సహాయ నిధి ద్వారా బాధితులకు ఎంతో ఊరట లభిస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కలికిరి మండలం టీడీపీ అధ్యక్షులు షాబుద్దీన్, మహల్ మాజీ సర్పంచ్ మహ్మద్ అలీ, పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహల్‌లో సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

**కలికిరి, డిసెంబరు 16, ప్రభాతవార్త:**



మండలంలోని మహల్ పంచాయతీ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఉర్దూ ఆవరణలో మహల్ మాజీ సర్పంచ్ మహ్మద్ అలీ స్వగృహంలో సిమెంటు రోడ్డు నిర్మాణ పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. అప్పట్లో మాజీ సీఎం నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి రూ.4 కోట్ల వ్యయంతో ఉర్దూ డిగ్రీ కళాశాల భవనం పనులు మంజూరు చేయించారు. దీంతో మైనార్టీ విద్యార్థులకు ఉర్దూ జూనియర్ కళాశాల ఎంతో ఉపయోగకరంగా ఉంది. కళాశాల ఆవరణంలో సిమెంటు రోడ్డు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యను ప్రభుత్వ జూనియర్ కళాశాల ఛైర్మన్ మహ్మద్ అలీ ఎమ్మెల్యే నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి దృష్టికి తెచ్చారు. దీంతో ఎమ్మెల్యే వెంటనే సిమెంటు నిర్మాణ పనులకు నిధులు మంజూరు చేశారు. ఆ నిధులతో ఆ కళాశాల ఆవరణలో సిమెంటు రోడ్డు పనులు ఊపందుకున్నాయి. దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు, మహల్ గ్రామస్థులు ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపారు.

## కల్వర్టు నిర్మాణ పనుల్లో నాణ్యత పాటించాలి

**కలికిరి, డిసెంబరు 16, ప్రభాతవార్త:**



కలికిరి-కలకడ రోడ్డు మార్గంలో నిర్మాణంలో ఉన్న కల్వర్టు పనులను మంగళవారం ఆర్‌అండ్‌బీ డీఈ సురేష్ నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. గత కొంత కాలంగా కల్వర్టు లేక అంకాళమ్మ కుంట వర్షపు నీరు రోడ్డు గుండా ప్రవహిస్తూ రాకపోకలకు ఇబ్బందికరంగా మారింది. ఈ సమస్యను పంచాయతీ అధికారులు ఎమ్మెల్యే కిశోర్‌కుమార్‌రెడ్డి దృష్టికి తెచ్చారు. వెంటనే కల్వర్టు నిర్మాణ పనులు చేపట్టి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని పంచాయతీ ఈవో అశోక్‌ను ఎమ్మెల్యే ఆదేశించారు. దీంతో నిర్మాణ పనులు పంచాయతీ అధికారులు చేపట్టారు. పనులను మంగళవారం డీఈ తనిఖీ చేసి పనుల్లో నాణ్యత పాటించాలని ఇంజినీరింగ్ అసిస్టెంట్లకు, అధికారులకు సూచించారు.

## న్యాయం చేయాలని అధికారులకు విజ్ఞప్తి..

**కడప కార్పొరేషన్, డిసెంబర్ 16 ప్రభాతవార్త:**

కడప నగర పరిధిలోని చౌటపల్లెలో సర్వే నెంబరు 3/101లో 10 సెంట్ల భూమి తనకు వారసత్వంగా సంక్రమించిన భూమిలో కొంతభాగం తమ అవసరాలకు విక్రయించగా.. మిగిలిన భూమిలో ఇంటిని నిర్మించుకోవాలని భావించినట్లు మంగళవారం కడపలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెంకట కృష్ణారెడ్డి తెలిపారు. కానీ ఉన్న భూమిలో కొంత భాగం ఇవ్వాలని ఓ కార్పొరేటర్ అడుగుతున్నారని బాధని వ్యక్తం చేశారు. న్యాయం చేయాలని అధికారులను వేడుకున్నారు. ఈ సమావేశంలో టీడీపీ నేత, అడ్వకేట్ జింకా సుబ్బరాయుడు, బాధితుడి సహచరులు పాల్గొన్నారు.

## పాడిరైతుల ఆర్థిక భద్రతకై చేయూత

**సుండుపల్లి, డిసెంబర్ 16,ప్రభాతవార్త :**

మండల పరిధిలోని మాచిరెడ్డిగారిపల్లి గ్రామపంచాయతీ వావిలవడ్డు గ్రామంలో మంగళవారం పశువర్ధక శాఖ ఆధ్వర్యంలో గ్రామ టీడీపీ నాయకుల సహకారంతో దాణ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్యదర్శి చప్పిడి మహేష్ నాయుడు, ఏడి విజయకుమార్ ముఖ్య అతిథులుగా హాజరై, 50 శాతం సబ్సిడీతో 450 బస్తాల దాణను పాడి రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పాడి రైతుల ఆర్థిక భద్రతకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. పశుపోషణ రంగాన్ని మరింత అభివృద్ధి చేసి, రైతులకు అవసరమైన సబ్సిడీలు, సౌకర్యాలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రవి కుమార్, శివారెడ్డి(మంత్రి), సిద్ధయ్య, నాగ సుబ్బయ్య, ఫయాజ్, మదన్ కుమార్, కాంచన రెడ్డయ్య, రెడ్డి నాయక్, మనోజ్ నాయుడు, వెంకటరమణ, పసుపులేటి నాగేష్, చంద్రశేఖర్ రాజు, వెంకటేశ్వర్లు నాయుడు, దామోదర్ నాయుడు, రామచంద్ర, యూసుఫ్, ఆనందనాయక్ నాయకులు పాల్గొన్నారు.



## శక్తి టిమ్,క్రిమినల్ చట్టాలపై అవగాహన



చిన్నమండెం డిసెంబర్ 16 ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు శక్తి టీం మరియు నూతన క్రిమినల్ చట్టాలు అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం మండల సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సుధాకర్ నిర్వహించారు. అందులో భాగంగా ఆయన మాట్లాడుతూ మహిళలు మరియు పిల్లల పట్ల నేటి సమాజంలో జరిగే అన్యాయాలు, వారు ఎదుర్కొంటున్న సమస్యలు దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వ పోలీస్ శాఖ వారు మహిళలు మరియు పిల్లల భద్రత కోసం స్థాపించబడిన శక్తి టీం యాప్ గురించి ఉదాహరణలతో వివరించడం జరిగింది. ఫేస్బుక్, వాట్సాప్, ఇన్స్టాగ్రామ్, మరియు ఇంటర్నెట్ ద్వారా ఎదురయ్యే సైబర్ నేరాలు గురించి వివరిస్తూ తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా సూచించారు. క్రమశిక్షణతో మీ భవిష్యత్తును ఉన్నతిగా తీర్చిదిద్దుకోవాలని హితవు పలికారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది సాగర్ రెడ్డి తదితరులు, పాఠశాల ప్రిన్సిపాల్ మలాంషా, విSS ప్రోగ్రామ్ ఆఫీసర్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పల్స్ పోలియో కార్యక్రమంపై ప్రత్యేక శిక్షణ



మైదుకూరు, డిసెంబర్ 16, ప్రభాతవార్త:

పల్స్ పోలియో ఇమ్యునైజేషన్ కార్యక్రమం అమలులో భాగంగా బద్వేల్ డివిజన్ పరిధిలోని ఓనిపెంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పి.హెచ్.సి)లో మంగళవారం వ్యాక్సినేటర్లకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణలో పోలియో చుక్కలు వేసే విధానం, బూత్‌ల నిర్వహణ, ఇంటింటి సర్వే వంటి కీలక అంశాలపై సిబ్బందికి పూర్తి అవగాహన కల్పించారు. ఈ శిక్షణా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బద్వేల్ ఉప జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డిప్యూటీ డిఎంహెచ్ఓ మల్లేష్ సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. అనంతరం తహశీల్దార్ వి.రాజా నరసింహ మాట్లాడుతూ పల్స్ పోలియో లక్ష్యాలను చేరుకోవడంలో కడప జిల్లాలోని మైదుకూరు మండలం మొదటి స్థానంలో నిలవాలని ఆకాంక్షించారు. మున్సిపల్ కమీషనర్ రంగాస్వామి ప్రసంగిస్తూ 21న జరగబోయే ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమాన్ని స్థానిక సిబ్బంది, వాలంటీర్లు సమష్టిగా కృషి చేసి నూరు శాతం విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఓనిపెంట పి.హెచ్.సి వైద్యులు డా. జె. వి. శ్రీకాంత్, డా. తేజ్‌దీప్ వర్మ మరియు జీవి సత్రం పి.హెచ్.సి వైద్యులు పి. శ్రీనాథ్ రెడ్డి, హెల్త్ సూపర్వైజర్స్, రూట్ సూపర్వైజర్స్ మెడికల్ హెల్త్ యంహెచ్ సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు, ఆశాకార్యకర్తలు, ఉపాధ్యాయులు మరియు వాలంటీర్లు పాల్గొన్నారు.

## నీటి సమస్య పరిష్కరించిన జగన్ రాజు



బలిజ పల్లెరోడ్డులో బోరు వేస్తుండగా పరిశీలిస్తున్న జగన్ రాజు

రాజంపేట, డిసెంబర్16 ప్రభాతవార్త

నీటి సమస్య ఉందని తెలిసిన వెంటనే స్పందించిన తెలుగుదేశం పార్టీ రాజంపేట అసెంబ్లీ ఇంచార్జ్ జగన్మోహన్ రాజు స్పందించి సమస్య పరిష్కరించారు. రాజంపేట పట్టణం మున్సిపాలిటీ 13 వ వార్డులోనీ బలిజ పల్లె రోడ్డు లో నీటి సమస్య ఉందని స్థానికులు స్థానిక టిడిపి నేత గుగ్గిళ్ళ చంద్రమోళి ద్వారా జగన్ మోహన్ రాజు దృష్టికితీసుకువెళ్లారు. వెంటనే బోర్ వేసేలా చర్యలు తీసుకున్నారు. సమస్య చెప్పిన వెంటనే పరిష్కరించినందుకు స్థానికులు జగన్మోహన్ రాజును సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాజంపేట పట్టణ టిడిపి అధ్యక్షుడు దగ్గుపాటి సుబ్రహ్మణ్యం నాయుడు, రాజంపేట పట్టణ టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ కొల్లి రెడ్డయ్య నాయుడు, గుణకల చిన్న, పొట్టి సుబ్బరాయుడు, బాలాజీ, కూరగాయలు ప్రసాద్, నవీన్, పలువురు మహిళలు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## 25 వ శబరిమల యాత్రకు పయనం



నందలూరు డిసెంబర్ 16 ప్రభాతవార్త :

అయ్యప్ప స్వామి శబరిమలై దర్శనార్థం బాలు గురుస్వామి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 25వ శబరిమల యాత్ర సోమవారం నందలూరులో ఘనంగా ప్రారంభమైంది. ఈ యాత్రలో భాగంగా సుమారు 120 మంది అయ్యప్ప స్వామి భక్తులు దీక్షతో, భక్తిశ్రద్ధలతో"స్వామియే శరణం అయ్యప్ప" నినాదాల మధ్య శబరిమలైకి బయలుదేరారు. శబరిమల యాత్ర విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన రైల్వే అధికారులు, స్థానిక నాయకులు, స్వచ్ఛంద సేవకులు, భక్తులు ధన్యవాదాలు తెలిపారు.

## ముఖ్యమంత్రికి పోస్టు కార్డుల ద్వారా వినతులు

సిద్ధవటం డిసెంబర్ 16 ప్రభాతవార్త

సిద్ధవటం జేఏసీ ఆద్వర్యంలో మాధవరం1 గ్రామంలో జరుగుతున్న రిలే నిరాహార దీక్ష రోజుకొక కార్యక్రమంతో అందరి దృష్టిని ఆకర్షిస్తూ ఉత్సాహంగా సాగుతోంది. అందులో భాగంగా మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కు 6వ రోజు పోస్టు కార్డుల ఉద్యమాన్ని ప్రారంభించారు. మంగళవారం పలు ఉద్యమ గీతాలతో హుషారుగా దీక్ష కొనసాగింది. ఈ సందర్భంగా జెఏసి సభ్యులు మాట్లాడుతూ మాధవరం1 గ్రామంలో జరుగుతున్న దీక్షకు పలువురు రాజకీయ, సామాజిక, విద్యా, ఉద్యోగ, ఉపాద్యాయ, కళాకార, కార్మిక, కర్షక, చేనేత, ముస్లిం మైనారిటీ సంఘాలు సంపూర్ణ మద్దతును తెలుపుతూ తమ సంఘీభావాన్ని ప్రకటించడం మాకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని అందరి ఆదరాభిమానాలతో రెండు మండలాలను కడపలో కొనసాగించే వరకు దీక్షలు ఉపసంహరించేది లేదని తెలిపారు. 6వరోజు దీక్షా ప్రాంగణం రాయచోటి వద్దు కడప ముద్దు అనే నినాదాలతో మార్మోగింది. ఈ కార్యక్రమంలో చలపాటి చంద్ర, దేరంగుల శ్రీకాంత్, అవ్వారు రవిశంకర్, శ్రీరాందాసు వెంకట్, దాసరి వినోద్, సుధా మురళి, నూకల పిచ్చయ్య, రాటాల రామయ్య, గూండ్ల సుబ్బరాయుడు, సాయి, రామక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.




## జల్జీవన్ పథకం ద్వారా ప్రతి ఇంటికి కులాయి కలెక్షన్

లక్కిరెడ్డిపల్లి ; డిసెంబర్ 16, ప్రభాతవార్త

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు శుద్ధమైన నీటిని అందించేందుకు జల్ జీవన్ పథకం ప్రవేశపెట్టారని ఈ పథకం ద్వారా ప్రతి ఇంటికి కొళాయి కనెక్షన్ ఇచ్చి ప్రభుత్వం మంచినీరు అందిస్తుందని ఐఏఎస్ స్పెషలాఫీసర్ హరినారాయణ పేర్కొన్నారు. ఆస్పిరేషనల్ బ్లాక్ ప్రోగ్రాంలో భాగంగా మంగళవారం మండలంలోని దిన్నెపాడు పర్వతరెడ్డి గారి పల్లి, దప్పేపల్లి లక్కిరెడ్డిపల్లె గ్రామాల లోని సమస్యలపై ఆరాధీశారు. ఈ సందర్భంగా దిన్నెపాడు గ్రామంలోని పరుతుడిగారపల్లో డంపింగ్ యార్డ్ పరిశీలించారు. పొడి చెత్త తడి చెత్తను వేరు చేసి డంపింగ్ యార్డ్ కు తరలించాలని దీంతో గ్రామ శుభ్రతతో ఉంటుందని అంతేకాకుండా ఆర్థికంగా గ్రామం అభివృద్ధి చెందుతుందన్నారు పరిశుభ్రత పాటిస్తేనే గ్రామాలు రాష్ట్రాలు దేశాలు బాగుంటాయని ఆయన అన్నారు జల్ జీవన్ పథకం కింద వెలుగులు ప్రాజెక్టు నుంచి ప్రతి ఇంటికి కులాయి కనెక్షన్ ఇచ్చి శుద్ధి చేసిన నీటిని అందించేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిపాదనలు చేపట్టారని ఆయన తెలియజేశారు దప్పేపల్లి గ్రామంలో మామిడి రైతులతో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా మామిడి ఉత్పత్తులు దిగుబడులు గురించి రైతులతో మాట్లాడారు సకాలంలో వర్షాలు లేక మామిడి పంట సక్రమంగా చేతికి రాక ఇబ్బందులు పడుతున్నామని మామిడి రైతులు ఐఏఎస్ అధికారి దృష్టికి తీసుకెళ్లారు అలాగే మామిడి రైతులకు సబ్సిడీ ఎరువులు మందులు ప్రభుత్వం అందించాలని వారు కోరారు. స్పందించిన ఐఏఎస్ అధికారి



చెట్లు కత్తిరింపులు, పరికరాలు ఎరువులు మందులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. అలాగే ఈ ప్రాంతంలో పండించిన మామిడి పండ్లు ఢిల్లీ చెన్నై మహారాష్ట్ర ప్రాంతాలకు తరలిస్తున్నామని రైతులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపిఓ రాధమ్మ, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సుభాషిని ఎంపీడీవో రెడ్డయ్య తాసిల్దార్ కాంతి కుమార్, మండల ఉద్యానవన శాఖ సింధూరి ఆరెడబ్ల్యూఎఫ్ డి ఈ విద్య ఆరెడబ్ల్యూఎస్ జేఈ కిషోర్ డిప్యూటీ ఎంపీడీవో ఉషారాణి, ఎంఈఓ చక్రి నాయక్ వెంకటసుబ్బయ్య, నీతి అభియోగ కోఆర్డినేటర్ వెంకటరామిరెడ్డి, ఆర్ఐ రాజేష్, అధికారులు రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## లేఅవుట్లు, ప్లాట్ల క్రమబద్ధీకరణ ప్రజలకు ఓ సువర్ణావకాశం

తంబళ్లపల్లె డిసెంబర్ 16 ప్రభాతవార్త ః

మున్సిపాలిటీలు, మండలాలు, మేజర్ పంచాయతీలలో అనధికార లేఔట్లు, ప్లాట్ల క్రమబద్ధీకరణ ప్రతి ఒక్కరికి ఓ సువర్ణ అవకాశమని పలమనేరు కుప్పం మదనపల్లి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ సురేష్ బాబు పిలుపునిచ్చారు. మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన సమీక్షలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబు సారధ్యంలోని కూటమి ప్రభుత్వం గతంలో అనధికార లేఔట్లు సమస్యలపై ఇబ్బందులు పడుతున్న మధ్యతరగతి, పేద ప్రజలకు భవిష్యత్తులో ప్లాట్ల విషయమై ఇబ్బందులు లేకుండా క్రమబద్ధీకరించుకునే అవకాశం కల్పించినట్లు ఆయన తెలిపారు. వచ్చే ఏడాది జనవరి 23 లోపు లేఔట్లకు 14 శాతం ఓపెన్ ఖరీదులో 50శాతం మినాయింపు ఇవ్వడం జరుగుతుందన్నారు. లేఔట్లు, ప్లాట్లు క్రమబద్ధీకరణతో భవిష్యత్తులో ఏ విధమైన ఇతర అదనపు చార్జీలు లేకుండా భవనాలకు అనుమతి, ప్లాన్ అనుమతితో బ్యాంకు రుణ అవకాశం, న్యాయబద్ధంగా తన స్థలము అమ్ముకునే వెసులుబాటు, చట్టబద్ధంగా స్థలానికి భద్రత ఉంటుందని తెలిపారు. వచ్చే ఏడాది 23 వ తేదీ లోపు దరఖాస్తు చేయని అనధికార లేవట్ల స్థలాల యందు భవిష్యత్తులో ఎలాంటి భవనాలకు అనుమతులు ఉండవని అలా నిర్మించిన చట్టపరమైన చర్యలు చేపట్టి కూల్చివేయడం జరుగుతుందన్నారు. దీంతోపాటు అమ్మకం కొనుగోలు వీలు లేకుండా సబ్ రిజిస్టర్ కార్యాలయాలలో నిషేధం అమలు పరుస్తామన్నారు. ఈ




అవకాశాన్ని మధ్యతరగతి, నిరుపేద, రియల్ ఎస్టేట్ వ్యాపారులు ,లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి తంబళ్లపల్లె సమన్వయకర్త సీడ్ మల్లికార్జున నాయుడు, తాసిల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీవో బాపూజీ పట్నాయక్, పి కే యం యు డి ఎ సెక్రటరీ మనోహార్, ఏఎస్ఐ నజీర్ భాష,టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి, కుప్పం సింగల్ విండో అధ్యక్షుడు రఫీ, రవిచంద్ర బాబు, టిడిపి రాష్ట్ర బీసీ ఉపాధ్యక్షుడు తులసీదర్ నాయుడు, దేరంగులచంద్ర, పురుషోత్తం, వీఆర్వో నాగరాజు, కార్యదర్శి శ్రీనివాసరావు, రెవిన్యూ, మండల పరిషత్ అధికారులు, మండలంలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## విభిన్న ప్రతిభావంతుల సంక్షేమం ప్రభుత్వంలోనే సాధ్యం



విభిన్న ప్రతిభావంతులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి

పీలేరు డిసెంబర్ 16 ప్రభాతవార్త:

విభిన్న ప్రతిభావంతుల సంక్షేమం, అభివృద్ధికి తెలుగుదేశం పార్టీ నాయకత్వంలోని ఉమ్మడి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తూందని పీలేరు ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి తెలిపారు. పీలేరు నియోజకవర్గస్థాయిలో మంగళవారం స్థానిక వ్యవసాయం మార్కెట్ కమిటీ ఆవరణంలో, భారత ప్రభుత్వం, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ, అలిమ్ కో సహకారంతో అర్హులైన విభిన్న ప్రతిభావంతులకు వివిధ రకాల పరికరాల పంపిణీ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా కేంద్ర ప్రభుత్వం ఆలింకో సహకారంతో అర్హులైన 222 మంది విభిన్న ప్రతిభావంతులను ఏంపిక చేసి, వారికి రూ.40 లక్షలు విలువ చేసే 716 బ్యాటరీ సైకిళ్లు, ట్రై సైకిళ్లు, వీల్ చైర్లు, వినికిడి యంత్రాలు, వాకింగ్ స్టిక్స్, తదితర పరికరాలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. అలాగే 2026 ఫిబ్రవరిలో మరో రూ.70 లక్షల ఖర్చుతో వీరికి మరిన్ని పరికరాలను కూడా పంపిణీ చేయనున్నట్లు తెలియజేశారు. గతంలో ఏ ప్రభుత్వం కూడా విభిన్న ప్రతిభావంతులకు ఈ స్థాయిలో పరికరాలను అంది ఇవ్వలేదని, కేవలం ఈ ప్రభుత్వంలోనే విభిన్న ప్రతిభావంతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ వారి కోసం పాటుపడడం జరుగుతోందన్నారు. సామాజిక పెన్షన్ల కోసం కూడా అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. విభిన్న ప్రతిభావంతుల శాఖ అన్నమయ్య, కడప జిల్లాల అడిషనల్ డైరెక్టర్ కృష్ణ కిషోర్ మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలో రూ.1.46 కోట్ల రూపాయల ఖర్చుతో 3,400 మంది విభిన్న ప్రతిభావంతులకు, కడప జిల్లాలో రూ.6.45 కోట్ల ఖర్చుతో 9,120 మంది విభిన్న ప్రతిభావంతులైన లబ్ధిదారులకు పరికరాలను అందిస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే లబ్ధిదారులకు పరికరాలను పంపిణీ చేసి, ప్రతి ఒక్క లబ్ధిదారుడి దగ్గరకు వెళ్లి వారిని ఆప్యాయంగా పలుకరిస్తూ, వారి అభిప్రాయాలు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పీలేరు, కలికిరి వ్యవసాయ మార్కెట్ కమిటీల చైర్మన్లు పురం రామమూర్తి, మాలతి, పీలేరు మండల పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, పశువులేటి లక్ష్మీకర, పోలిశెట్టి సురేంద్ర, మాజీ అధ్యక్షులు అమర్నాథ్ రెడ్డి, టిడిపి రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గం నాయకులు కోటపల్లి బాబు రెడ్డి, సింగల్ విండో అధ్యక్షుడు రెడ్డప్ప రెడ్డి, జనసేన పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా నాయకుడు కలప రవి, ఇతర నాయకులతోపాటు ఎంపీడీవో శివశంకర్, తహశీల్దారు శివకుమార్, కెవి పల్లి, కలకడ, కలికిరి, వాల్మీకిపురం, గుర్రంకొండ మండలాలకు చెందిన పలువురు అధికారులు పాల్గొన్నారు.

## పూర్ణోదయ పథకాన్ని పక్కాగా అమలు చేయాలి

పులివెందుల , డిసెంబర్ 16 , ప్రభాతవార్త :



పులివెందుల నియోజక వర్గం సమగ్ర అభివృద్దే లక్ష్యంగా సకల శాఖల అధికారులు పనిచేయాలనీ పూర్ణోదయ పథకాన్ని పక్కాగా అమలు చేయాలనీ చెరువుల అనుసంధానంతో నీటి సమస్యలకు చెక్ పెడతామని, పెండింగ్ లో ఉన్న లింక్ రోడ్లను త్వరిత గతిన ప్రతిపాదనలు పంపి పూర్తి చేయాలని చక్రాయపేట మండలంలో సాగు త్రాగు నీటి సమస్యకు చర్యలు తీసుకుంటున్నామని నియోజక వర్గ ఇన్చార్జి బీటెక్ రవి,హెచ్ ఎల్ సి చైర్మన్ జోగిరెడ్డి లు అన్నారు. పులివెందుల పట్టణంలోని ఆర్అండ్‌బి అతిథి గృహం నందు సకల శాఖల అధికారులతో పాటు అన్ని మండల ఇంచార్జి లతో కలిపి నియోజక వర్గ స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భం గా ఇన్చార్జ్ బీటెక్ రవి మాట్లాడుతూ పూర్ణోదయ పథకాన్ని సమగ్రంగా అమలు అయ్యేలా అధికారులు కృషి చేయాలన్నారు. పూర్ణోదయ పథకానికి ఏ ఏ అంశాలు వర్తిస్తాయో నిశ్చితంగా పరిశీలించాలన్నారు. హెచ్ ఎన్ ఎస్ కెనాల్ వద్ద మేము తీసుకున్న చిన్న పనితోనే పులివెందుల యర్రబెల్లి చెరువును పూర్తిగా నీటిని నింపామని ఇదే విధంగా గాలేరు నగరి ,కావేటివాగుకు అనుసంధానం చేసినందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఎన్ని కోట్లయినా సరే ప్రభుత్వం నుంచి మంజూరు చేయిస్తానని అధికారులు కేవలం ప్రతిపాదనను మాత్రమే ప్రాధాన్యతను బట్టి పంపాలన్నారు. అన్ని శాఖల అధికారులు పులివెందుల నియోజకవర్గ అభివృద్ధికి ఏమేం కావాలో ప్రాధాన్యతను బట్టి ప్రతిపాదనలు తయారు చేయాలని వాటిని సంబంధిత శాఖ మంత్రులు దగ్గరికి వెళ్లి మంజూరు చేయిస్తానన్నారు. ప్రతి శాఖ అధికారి కూటమి ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా పనితీరును మెరుగుపరుచుకోవాలని , సమగ్ర అభివృద్ధి చేపట్టి పులివెందుల నియోజవర్గ ముఖచిత్రాన్ని మార్చే దిశగా పనితీరు ఉండాలని దిశా నిర్దేశం చేశారు. హెచ్.ఎల్.సి చైర్మన్ జోగి రెడ్డి మాట్లాడుతూ రానున్న కాలం నీటి ఎద్దడి ఏర్పడే అవకాశం ఉంటుందని కావున త్రాగునీరు సమస్య పులివెందుల ప్రాంతంలో ఎక్కడా లేకుండా ముందస్తుగానే ఏమేమి చర్యలు తీసుకోవాలో అధికారులు ప్రతిపాదనలు తయారు చేయాలని అలాగే సాగునీటి కూడా ఎటువంటి సమస్యలు లేకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. పైపు లైన్ ఏర్పాట్లు లీకేజీలను గుర్తించి మరమ్మత్తులు చేయడంపై అధికారులు దృష్టి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సకల శాఖల అధికారులు , వేంపల్లి ఇన్‌చార్జ్ అజ్జుగుట్టు రఘునాథ్ రెడ్డి , టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసారథి రెడ్డి ,ఏపీ ఎడ్యుకేషనల్ డైరెక్టర్ అన్నారెడ్డి ప్రసాద్ రెడ్డి, పులివెందుల పట్టణ మాజీ టీడీపీ అధ్యక్షుడు వెంకట్రామి రెడ్డి,తొండూరు మండల టీడీపీ ఇంచార్జ్ శివ మోహన్ రెడ్డి, చక్రయాపేట మండల టీడీపీ ఇంచార్జ్ మహేశ్వర రెడ్డి, వేంపల్లె మండల టీడీపీ ఇంచార్జ్ మునిరెడ్డి, వేముల ఇంచార్జ్ బ్రహ్మయ్య తదితర కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## హెల్మెట్ రక్షణ కవచం..

కడప క్రైం, డిసెంబరు 16, ప్రభాతవార్త:



జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు మంగళవారం జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీసు స్టేషన్ల పరిధిలో హెల్మెట్ ప్రాధాన్యత వివరిస్తూ పోలీసు అధికారులు, సిబ్బంది హెల్మెట్ ధరించి బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రాణాలు కాపాడే రక్షణ కవచం హెల్మెట్ అని వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ వినియోగించి ప్రాణాలు రక్షించుకోవాలని సూచించారు. జాతీయ రాష్ట్ర రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువ శాతం ద్విచక్ర వాహనదారులే మరణిస్తున్నారని హెల్మెట్ లేకపోవడం వల్లే మరణాలు చోటు చేసుకుంటున్నాయన్నారు. వాహనదారులు హెల్మెట్ ధరించి వాహనాలు నడపడంతో రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు ప్రాణాపాయం నుంచి బయట పడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు. యువత అత్యుత్సాహంతో అతి వేగంగా వాహనాలను డ్రైవింగ్ చేసి రోడ్డు ప్రమాదాల బారిన పడకూడదన్నారు. మద్యం సేవించి సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపడం చట్టవిరుద్ధమన్నారు.

## వైభవంగా గంధం

రామసముద్రం డిసెంబర్ 16 ప్రభాతవార్త



మండల కేంద్రంలోని చెంబకూరు మూదురోడ్ల కూడలిలో ఉన్న ఆస్థాన ఏ హజరత్ సుల్తాన్ ఆసిబ్ దిల్ దార్ అలీషా హాషేని ఖాధరీ సర్వారీ గంధం మంగళవారం దర్గాను బెంగళూరు నుండి పలు రకాల పుష్పాలు తెచ్చి దర్గా ని అలంకరణ చేసి విద్యుత్ కాంతుల నడుమ భక్తి శ్రద్ధలతో ఉత్సవ కమిటీ వారి ఆధ్వర్యంలో గంధం మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. దర్గాలో ముస్లిం మత పెద్దలు ప్రత్యేక ప్రార్తనలు నిర్వహించారు, మహిళలు దీపాలు వెలిగించి బూంది, చెక్కర చవింపులు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. మదీన పై గంధం ఉంచి చెంబకూరు లో ఊరేగింపు చేశారు. ఈ వేడుక తిలకించడానికి కర్ణాటక, తమిళనాడు,తెలంగాణ నుండి అధిక సంఖ్యలో వచ్చి గంధం వీక్షించారు. ప్రత్యేకంగా బెంగళూరు బృందం వారిచే గొప్ప కావ్వాలీనిర్వహించారు. ఈకార్యక్రమంలో దర్గా కమిటీ సభ్యులు హిందూ ముస్లిం సోదరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. దర్గా కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో గొప్ప అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.

## ప్రజోపయోగార్థమై ఇచ్చిన భూమి నిరుపయోగంగా ఉంటే యజమానులదే

### (హర్యానా అప్పీలును త్రోసిపుచ్చిన సుప్రీం కోర్టు)

బద్వేలు లీగల్, డిశంబరు 16, ప్రభాతవార్త:

పంచాయితీలలో ఉమ్మడి అవసరాల కొరకు ఇచ్చిన భూమిలో కొంత మిగిలి పోతే లేదా నిరుపయోగంగా ఉంటే యజమానులకే వాటా ప్రకారం పున:పంపిణీ చేయాలని సుప్రీంకోర్టు తీర్పును వెలువరించింది. పంజాబ్ హర్యాణా హైకోర్టు భూ యజమానులకు అనుకూలంగా ఇచ్చిన ఆదేశాలను భారత అత్యున్నత న్యాయస్థాన ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్.గవాయ్, న్యాయమూర్తులు ప్రశాంత్ కుమార్ మిశ్రా, కె.వి.విశ్వనాధన్ లతో కూడిన ధర్మాసనం సమర్థిస్తూ రాజ్యాంగ ధర్మాసనం భగత్‌రామ్ ఎదిరి పంజాబ్ ప్రభుత్వం (1967)2 ఎస్.సి.ఆర్. 165 కేసులో ఇదే సూత్రాన్ని ఆమోదిస్తూ ఇచ్చిన తీర్పు ఆధారంగా హైకోర్టు వెలువరించిన తీర్పు సరైనదేనని సుప్రీం కోర్టు అభిప్రాయపడింది. తూర్పు పంజాబ్ హోల్డింగ్స్ (కన్సాలిడేషన్ అండ్ ప్రివెన్షన్ అఫ్ ఫ్రాగ్మెంటేషన్ ) చట్టం - 1948 క్రింద ఏకీకరణ సమయంలో రోడ్లు పాఠశాలలు లేదా పచ్చిక బయళ్ళు వంటి సాధారణ ప్రయోజనాల కొరకు భూమిని ప్రోగు చేసేందుకు గ్రామస్తులు తమ ఆస్తులలో కొంతమేర అందించాల్సి వుంటుంది. 1992లో హర్యాణా ప్రభుత్వం పంజాబ్ విలేజ్ కామన్ ల్యాండ్స్(రెగ్యులేషన్) చట్టం 1961 ని సవరిస్తూ "షామిలత్ దేహ్" యొక్క నిర్వచనాన్ని విస్తరించింది. "షామిలత్ దేహ్ అనేది వ్యక్తిగత యజమానులకు కాకుండా గ్రామ సమాజానికి సమిష్ఠిగా చెందిన భూమిని గురించి సూచిస్తుంది, అయితే భూ యజమానులు ఈ సవరణను అప్పీలు చేశారు. ఉపయోగించని భూమిని పరిహారం లేకుండా స్వాధీనం చేసుకునేందుకు ఇది దొడ్డిదారి ప్రయత్నమని వాదనలు వినిపించారు. హైకోర్టు, వారికి అనుకూలంగా తీర్పు ఇవ్వడంతో హర్యాణా ప్రభుత్వం అప్పీలు దాఖలు చేయగా పూర్వాపరాలను పరిశీలించి సదరు అప్పీలును కొట్టివేసి ఉమ్మడి అవసరాలకు ఇచ్చిన భూమి నిరుపయోగంగా ఉంటే యజమానులదేనంటూ సుప్రీం కోర్టు తే. 16-9-2025దీన ఈ తీర్పును వెలువరించింది. (హర్యాణా ఎదిరి జైసింగ్ సివిల్ అప్పీలు నెం. 6990/2014)

## బద్వేల్‌లో స్పెషల్ డ్రైవ్

బద్వేలు, డిసెంబర్ 16, ప్రభాతవార్త



స్పెషల్ డ్రైవ్ లో భాగంగా బద్వేల్‌లో సిఐ లింగప్ప ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ కార్యక్రమం చేపట్టారు. పలువురిని అదుపులోకి తీసుకున్నారు. జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు, మైదుకూరు సబ్ డివిజన్ డి యస్ పి ఏ రాజేంద్రప్రసాద్ ఉత్తర్వుల ప్రకారం ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిఐ లింగప్ప మాట్లాడుతూ వాహనాలకు కాలుష్య ప్రమాణాల నిబంధనలు పుల్లంగిస్తే కఠిన చర్యలు తప్పన్నారు. ఇందులో భాగంగా చేపట్టిన తల్లికిలలో బుల్లెట్ వాహనాల సైలెన్సర్ లు మార్చి నడుపుతున్న వారికి జరిమానా విధించి బైక్ ల సైలెన్సర్ లను తీసివేయించినారు. వాటి స్థానంలో కంపెనీ సైలెన్సర్స్ బిగించారు . మరోసారి శబ్ద కాలుష్యం చేసే ఇతర సైలెన్సర్ లు వాడితే బైక్ సీజ్ చేస్తామని హెచ్చరించారు. మైనర్‌లు డ్రైవింగ్, రాష్ డ్రైవింగ్, స్టంట్స్ లేదా వాహనాల్లో అక్రమ మార్పులు గుర్తిస్తే కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్లు జయరాములు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## సౌత్‌జోన్ పుట్‌బాల్ జట్టుకు విద్యార్థి ఎంపిక

మదనపల్లె, డిసెంబర్ 16 ప్రభాతవార్త :



అభినందిస్తున్న దృశ్యం

మదనపల్లె సమీపంలోని పుంగనూరు రోడ్డు ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థి బి.శశికుమార్ బిటెక్ మూడవ సంవత్సరం చదువుతోంది. జేఎన్‌టియు ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన జేఎన్‌టియుఏ సౌత్‌జోన్ ఇంటర్ యూనివర్సిటి పుట్‌బాల్ పురుషుల విభాగంలో ఎంపిక అయ్యాడు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగారెడ్డి విద్యార్తిని అభినందిస్తూ భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అదిరోహించాలని కొనియాడారు. ఎంపికైన విద్యార్తిని కళాశాల ఛైర్మెన్ రామ్మోహన్‌రెడ్డి, ప్రెసిడెంట్ నాగమల్లారెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రాముడు, ఈసిఈ విభాగం అధ్యాపకులు వెంకటవరప్రసాద్, ఫిజికల్ డైరెక్టర్లు ఆర్. సురేంద్రబాబు, ఎస్.జబీవుల్లా వివిధ విభాగాదిపతులు, అధ్యాపకులు, సహచర విద్యార్థులు అభినందించారు.

## ప్రతిభను ప్రోత్సహించడం అభినందనీయం

గాలివీడు, డిసెంబర్ 16(ప్రభాతవార్త):



విక్రమాదిత్య ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేద విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించడం అభినందనీయమని వైస్ ఎంపీపీ మిట్టపల్లి యదుభూషణ్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని విక్రమాదిత్య ఎడ్యుకేషణల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యే భవిష్యత్తుకు పునాదని, ఆర్థిక ఇబ్బందులు విద్యకు అడ్డంకి కాకూడదన్న లక్ష్యంతోనే ఈ సహాయ కార్యక్రమాన్ని చేపట్టడం అభినందనీయమన్నారు. అనంతరం ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన వీక్లీ పరీక్షల్లో మొదటి, రెండో, మూడో స్థానాలు సాధించిన విద్యార్థులకు గిఫ్టులు అందించి వారి ప్రతిభను అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సగినాల శ్రీనివాసులు, సంస్థ నిర్వాహకులు వెంకటచలపతి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి సమిష్టి కృషి

కడప క్రైం, డిసెంబరు 16, ప్రభాతవార్త:

డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని రిమ్స్ పీఎస్ ఎస్సై సుభాష్ చంద్రబోస్ తెలిపారు. జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు మంగళవారం మధ్యాహ్నం డెంటల్ కాలేజీ రిమ్స్ నందు పోలీసు కళాజాగృతి బృందం ఇన్‌ఛార్జి నరసరామ్ మరియు టీంతో ఓ యువతా.. మేలుకో నాటక ప్రదర్శన ద్వారా దంత వైద్య విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై చంద్రబోస్ మాట్లాడుతూ నేటి సమాజంలో యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండి భవిష్యత్తును కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. మీ తల్లిదండ్రులు మీపై పెట్టుకున్న ఆశలను నెరవేర్చి గొప్ప డాక్టర్లు అయి సమాజానికి సేవ చేయాలని హితవు పలికారు. మత్తు పదార్థాలు వాడినా, అమ్మినా, ఆశ్రయం కల్పించిన దానికి తగిన శిక్షల గురించి తెలిపారు. మత్తు పదార్థాల ఆచూకీ తెలిసిన వెంటనే టోల్ ఫ్రీ నెంబరు 1972కు కాల్ చేసి తెలపాలన్నారు. దంతవైద్య కళాశాల ప్రిన్సిపల్ డా.జ్యోష్న మాట్లాడుతూ మత్తు పదార్థాల వాడకం వల్ల వచ్చే ఆరోగ్య సమస్యలు, సమాజంలో రుగ్మతలు వాటి వలన కలిగే అనర్థాల గురించి వివరించారు. అలాగే నార్కోటిక్స్ ఏఎస్సై మల్లయ్య, ఈగల్ టీం ఆయూబ్‌ఖాన్‌లు మాట్లాడుతూ యువతా మేలుకో మత్తు నుంచి తేరుకో, డ్రగ్స్ వద్దు-జీవితం ముద్దు, మత్తుపదార్థాలకు దూరంగా ఉందాం-భవిష్యత్తును కాపాడుకుందాం అని నినాదాలు చేయించారు. పోలీసు కళాజాగృతి బృందం ప్రదర్శన విద్యార్థులను విశేషంగా అలరించింది. ఈ కార్యక్రమంలో దాదాస్ అడిక్షన్ సెంటర్ టీం రామ్మోహన్, రంగస్వామి, దంతవైద్యులు, సిబ్బంది, దంత వైద్యవిద్యార్థులు పాల్గొన్నారు.

